Published from KADAPA

PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

KADAPA

సంపుటి : 02 | సంచిక : 287 | గురువారం | సెప్టెంబర్ 3, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 287 | Thursday | 3 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



హర్మూజ్ జలసంధి

## పూర్తిగా మా గుప్పిట్లోనే

» ట్రంప్

- » హర్మూజ్ జలసంధిపై దాదాపు పూర్తి పట్టు సాధించామన్న డొనాల్డ్ ట్రంప్
- » ఇరాన్ ప్రజలు తమ ప్రభుత్వంపై ఎప్పుడు తిరగబడతారని సూటిగా ప్రశ్నించిన ట్రంప్
- » చర్చల కోసం ఇరాన్‌ను ఒత్తిడి చేస్తున్నాననే వార్తలను కొట్టిపారేసిన అమెరికా అధ్యక్షుడు
- » ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి పోతోందని వ్యాఖ్య

అమెరికా : అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కీలకమైన హర్మూజ్ జలసంధిపై తమకు దాదాపు పూర్తి నియంత్రణ ఉందని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజలు ఎప్పుడు తిరగబడతారని ఆయన సూటిగా ప్రశ్నించారు.

- మిగతా 2లో..

జలం జీవం, జీవితం..

# నీరుంటేనే సాగు బాగు

### సీఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం

» పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల » 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు » పోలవరం ఎడమ కాలువలో జలాలకు సీఎం ప్రత్యేక పూజలు..సాష్టాంగ నమస్కారం » గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి: పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సీఎం..జలహారతి ఇచ్చారు.



కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది.

2 పేజీలో..



17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే

# వైఎస్ఆర్

» నాన్నే నా స్ఫూర్తి అంటూ వైఎస్ జగన్ భావోద్వేగం

» ఇడుపులపాయలో తల్లి విజయమ్మ, సతీమణి భారతితో కలిసి ఘన నివాళులు

ప్రజాభూమి, వేంపల్లె : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘన నివాళులర్పించారు. బుధవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతితో కలిసి వైఎస్ఆర్ సమాధికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,

2 పేజీలో..



## ఇస్తాంబుల్ తీరంలో రెండు టర్కీ నౌకల ఢీ..

### 10 మంది సిబ్బంది ఆచూకీ గల్లంతు

» మార్మరా సముద్రంలో ఘోర నౌకా ప్రమాదం » తెల్లవారుజామున 3 గంటలకు ఢీకొన్న వాణిజ్య నౌకలు » ఒక నౌక మునిగిపోయి ఉండవచ్చని భావిస్తున్న అధికారులు

టర్కీ :టర్కీలోని ఇస్తాంబుల్ తీరం మార్మరా సముద్రంలో ఘోర నౌకా ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో టర్కీ పతాకంతో ప్రయాణిస్తున్న రెండు వాణిజ్య నౌకలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక నౌకకు చెందిన 10 మంది సిబ్బందితో సంబంధాలు తెగిపోవడంతో వారి ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్ బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

2 పేజీలో..



## బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

### విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

### మంత్రి సవిత వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్య దర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు.

- మిగతా 2లో..

తెలంగాణ విమానాశ్రయాలను

## త్వరగా పూర్తి చేయండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ : తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.





## ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం..

- » రైతుల కలను నిజం చేస్తున్నాం: మంత్రి లోకేశ్
- » పోలవరం ఎడమ కాలువకు గోదావరి జలాలు విడుదల సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్య
- » కాలువ ద్వారా 2.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు లబ్ధి
- » ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ఎడమ కాలువ అనుసంధానం
- » పరిశ్రమలతో పాటు సాగునీరు అందించి అభివృద్ధి చేస్తామన్న లోకేశ్

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు.

## గోదావరి జలాలతో ఉత్తరాంధ్ర జలస్వప్నం సాకారం



» ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు » గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకురావడంలో సీఎం చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక చొరవ అభినందనీయం » ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి చారిత్రాత్మక మలుపు » చంద్రబాబు దృఢ సంకల్పంతోనే ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు » రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు » శ్రీకాకుళం చివరి ఆయకట్టు వరకు గోదావరి జలాలు రావాలన్నదే మా ఆకాంక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి : ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల జలస్వప్నం సాకారమైన వేళ గోదావరి జలాలు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు చేరుకోవడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం, నిరంతర పర్యవేక్షణ తోనే గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయని పేర్కొన్నారు.

2 పేజీలో..

కోట్లాది ప్రజల గుండెల్లో

## వైఎస్ఆర్‌కు చెరగని స్థానం

» ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి » ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఘన నివాళులు

ప్రజాభూమి, వేంపల్లె : కోట్లాది మంది తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఎన్నటికీ చెరగని స్థానం ఉంటుందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు.

2 పేజీలో..



# సంపాదకీయం

## ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక !

సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ..

ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది. ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మోన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి. ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుం టుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.

# జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు

తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువ లపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టీఎంసీల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సీఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే :** అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే..ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సీఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సీఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి :** 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి- కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సీఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళానని..2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సీఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు :** నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సీఎం చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తా మన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు..ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సీఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టీఎంసీల నీరు సరిపోతుందని.. ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టీఎంసీల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారథి, ఎంపీలు విజయ్, సీఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# గోదావరి జలాలతో ఉత్తరాంధ్ర జలస్వప్నం సాకారం

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తరుణం నిజమైంది.

ప్రాజెక్టు పనుల్లో ఎదురైన అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ అడ్డంకులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల స్వల్ప వ్యవధిలోనే అధిగమించి, రికార్డు స్థాయిలో కాలువ నిర్మాణ పనులను పూర్తి చేశారు,జలహారతి ఇచ్చి పాయకరావుపేట వద్ద రెగ్యులేటర్ ఆన్ చేసిన రైతులకు సాగునీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు చారిత్రాత్మక విజయమని మంత్రి కొనియాడారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు చేరుకోవడం తొలి ఘట్టం మాత్రమే. రాబోయే రోజుల్లో ఈ జలాలు విజయనగరం దాటి చివరి ఆయకట్టు ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లా వరకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

సిక్కోలు నేలను సస్యశ్యామలం చేసే గోదావరి జలాల కోసం ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరానికి సాగునీరు, ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించే లక్ష్యం నెరవేరే వరకు కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదలతో శరవేగంగా పూర్తయిన ఈ ప్రాజెక్టు ద్వారా అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు సాగు, తాగునీటితో పాటు పరిశ్రమలు, అవసరాలకు 23.44 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఇది కేవలం జల ప్రాజెక్టు మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర వ్యవసాయ, పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరిచే ప్రాజెక్టు అని పేర్కొన్నారు. రెండేళ్లలో కాలువ తవ్వకం, క్లిష్టమైన అక్విడక్ట్ నిర్మాణాలతో సహా కీలక పనులను రికార్డు వేగంతో పూర్తి చేసిన ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకి వేల చరిత్రలో నిలిచిపోతుంది. ఉత్తరాంధ్రను సుజల సస్యశ్యామలంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. అనకాపల్లితో మొదలైన ఈ జలయాత్ర శ్రీకాకుళం చివరి ఆయకట్టు వరకు కొనసాగాలన్నదే మా లక్ష్యం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# కోట్లాది ప్రజల గుండెల్లో వైఎస్ఆర్‌కు చెరగని స్థానం

బుధవారం డాక్టర్ వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల కోసం చేపట్టిన జలయజ్ఞం వంటి పథకాలు ఆయన పాలనలో కీలకమైనవని పేర్కొన్నారు. 108, 104 అంబులెన్స్ సేవలు, రైతుల వ్యవసాయ రుణాల మాఫీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నేటికీ చిరస్మరణీయంగా నిలిచాయని తెలిపారు. వైఎస్ఆర్ మరణవార్తను తట్టుకోలేక ఆయనతో పాటు ప్రాణాలు కోల్పోయిన వందలాది



మంది అభిమానులను సైతం ఈ సందర్భంగా స్మరించుకుంటున్నామని చెప్పారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వారికి కూడా వైఎస్ఆర్ బిడ్డగా నివాళులు అర్పిస్తున్నానని షర్మిలారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం..

పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు, పాడిపంటలకు అవసరమైన సాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. సమగ్రాభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధి అనే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర



ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్తాంబుల్ తీరంలో రెండు టర్కీ నౌకల ఢీ..

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు : నౌకల వివరాలు: కొకేలీ నుంచి అలియాగా వెళ్తున్న 'అల్ను' (ఈాశ్రీంబ) అనే కెమికల్ ట్యాంకర్, ఇస్కెందరున్ ఓడరేవు నుంచి కరాడెనిజ్ ఎరెగ్లీ వైపు వెళ్తున్న 'తుగ్బర్క్ ఇమామొగ్లు' (Tugberk Imamoglu) అనే బల్క్ క్యారియర్ నౌకలు సిలివ్రి తీరానికి 18 నాటికల్ మైళ్ల దూరంలో ఢీకొన్నాయి.కనిపించకుండా పోయిన సిబ్బంది: ప్రమాదం జరిగిన అనంతరం 'అల్ను' నౌకకు ఎటువంటి తీవ్ర నష్టం జరగనప్పటికీ, 'తుగ్బర్క్ ఇమామొగ్లు' నౌకతో పాటు అందులోని 10 మంది సిబ్బంది ఆచూకీ పూర్తిగా లభ్యం కాకుండా పోయింది. అధికారులు వారి మొబైల్ ఫోన్లకు కాల్స్ చేసినా ఎలాంటి సమాధానం రాలేదు. మునిగిపోయి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. సముద్ర ఉపరితలంపై నౌకకు చెందిన లైఫ్-సేవింగ్ జాకెట్లు, పరికరాలు కొట్టుకొచ్చినట్లు గుర్తించారు. ప్రమాద స్థలి వద్దకు 14 రెస్క్యూ నౌకలు, కోస్ట్ గార్డ్ హెలికాప్టర్లను పంపి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

మొదటి పేజీ తరువాయి

విద్యార్థినుల వినతి మేరకు గుణదల హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరించారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరిపించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యా, వసతి అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# హర్మ్యూజ్ జలసంధి పూర్తిగా మా గుప్పిట్లోనే: ట్రంప్

ఇరాన్ లక్ష్యంగా అమెరికా సైన్యం తాజాగా వైమానిక దాడులు జరిపిన కొద్ది గంటలకే ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఈ పోస్ట్ పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్‌ను చర్చల కోసం ఒత్తిడి చేస్తున్నట్టు వస్తున్న వార్తలను ట్రంప్ తోసిపుచ్చారు. "ఏబీసీ ఫేక్ న్యూస్ చెప్పినట్లు, నేను ఇరాన్‌ను చర్చలకు రమ్మని బలవంతం చేయడం లేదు. వాళ్లతో ఎటువంటి ఒప్పందం చేసుకున్నా నాకు అనవసరం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులే తనకు అనుకూలంగా ఉన్నాయని, హర్మ్యూజ్ జలసంధిపై తమకు పూర్తి పట్టు దొరికిందని, మరోవైపు ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలుతోందని అన్నారు. ఇరాన్ తన పతనాన్ని తానే కొనితెచ్చుకుంటోందని వ్యాఖ్యానించారు. సెప్టెంబర్ 1వ తేదీన అమెరికా సెంట్రల్ కమాండ్, హర్మ్యూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) స్థావరాలపై దాడులు జరిపింది. జలసంధిలో సముద్రపు మైన్‌లు పెట్టేందుకు ఇరాన్ విఫలయత్నం చేయడం, జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై క్షిపణి దాడికి పాల్పడటం వంటి చర్యలకు ప్రతిగా ఈ దాడులు చేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్లు, సముద్ర ఆస్తులు, కమ్యూనికేషన్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం 2026 ఆరంభం నుంచి అమెరికా, ఇరాన్ మధ్య వివాదం కొనసాగుతోంది. జలసంధిపై తమకే పూర్తి నియంత్రణ ఉందని అమెరికా పలుమార్లు ప్రకటించగా, ఇరాన్ ఈ వాదనలను ఖండిస్తూ వస్తోంది. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో ఈ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# 17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్

మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఘాట్ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. వైఎస్ఆర్ మరణించి 17 ఏళ్లు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి, అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలను ప్రతి పేదవాడికి అందించిన మహానేతగా వైఎస్ఆర్‌ను గుర్తుచేసుకున్నారు. నాన్నే నా స్ఫూర్తి అంటూ ఆయన భావోద్వేగ ట్వీట్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు, ఖాతాదారుల భద్రతకు
# సహకార బ్యాంకులు మరింత బలోపేతం





### కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, ప్రజాభూమి
మండలంలోని ముండ్లపాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్లను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ , జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్మన్ ఉమ్మనేని పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన లాకర్లను ప్రారంభించిన అనంతరం నేతలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సహకార బ్యాంకుల ద్వారా రైతులు, ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంతో పాటు వారి విలువైన వస్తువులు, పత్రాలు భద్రంగా ఉంచుకునేందుకు లాకర్ సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు, మహిళా సంఘాలకు, గ్రామీణ ప్రజలకు సులభతరమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పిఎసిఎస్‌లను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.ముండ్లపాడు పి ఏ సి ఎస్ లో నూతన లాకర్ల ఏర్పాటు ద్వారా ఖాతాదారులకు అదనపు భద్రత, సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సొసైటీల చైర్మన్ లు ,బ్యాంకు అధికారులు, సిబ్బంది, సహకార సంఘం సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషిచేసిన మహోన్నత వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి







### జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు జగ్గయ్యపేటలో ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి కార్యక్రమాలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి
తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాలను జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కోదాడ రోడ్డులోని యాక్సిస్ ఏటీఎం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి, అలాగే బస్టాండ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి, భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కోదాడ రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు.అదేవిధంగా జగ్గయ్యపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్య క్ర మాలను నిర్వహించారు.ఈ సందర్భంగా తన్నీ రు నాగేశ్వరరావు మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమానికి రథసారథి, పేదల గుండె చప్పుడు అని కొనియాడారు.
పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత వైయ స్సార్ అని అన్నారు.రాజశేఖర్ రెడ్డి చొరవ తో మన పట్టణం లో ధనం బోర్డులో పేదవారికి ఇంద్ర మ్మ ఇల్లు పంపిణీ జరిగిందని పేర్కొన్నారు.వైయస్సార్ మరణించి 17 సంవత్సరాలు గడిచినా ఆయనను ప్రజలు నేటికీ తమ గుండెల్లో చిరస్థా యిగా నిలుపుకున్నారని తెలిపారు. ముఖ్య మంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథ కాలు, పేదల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.పేద విద్యా ర్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం, మహిళల అభ్యున్నతికి కృషి చేయడం, ముస్లిం మైనార్టీల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వైయస్సార్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.తండ్రి అడుగుజాడల్లో తనయుడిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా ఐదేళ్ల పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు.
వైయస్సార్ ఆశయాలను, ఆయన చూపిన సంక్షేమ మార్గాన్ని కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2027 నాటికి రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధిస్తాం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్

జగ్గయ్యపేట , ప్రజాభూమి
విద్యారంగ అభివృద్ధికి కూటం ప్రభుత్వం పెద్దపీట చేస్తోందని విద్యార్థులకు సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేస్తోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ ,మాజీమంత్రి నెట్టెం రఘురాం లు అన్నారు.వత్సవాయి మండలం, పాత వేమవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమగ్ర శిక్షా కార్యక్రమంలో భాగంగా 2025-26 నిధులతో రూ.14.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన తరగతి గదులను శాసనసభ్యులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా భావించి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, విద్యార్థుల సంక్షేమం, ఆర్థిక భరోసా వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వం ద నం'_ అ ందిస్తుంద ని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 'అమ్మ ఒడి' పేరు తో ఇంట్లో ఒకరికి మాత్రమే ఆర్థిక స హాయ ం అ ందించార ని పేర్కొ న్నారు.





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొన్ని కుటుంబాల్లో ఆరుగురు పిల్లలకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు.విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బు క్స్, యూని ఫాంలు, షూస్, బ్యాగులు తదితర విద్యా సామగ్రిని అందిస్తూ వారి చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టి వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వం మాత్రం పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను పారదర్శకంగా కల్పిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 85 శాతం అక్షరాస్యత స్థాయికి చేరుకున్నామని, 2027 నాటికి 100 శాతం అక్షరాస్యత సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా పటిష్టమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు డీఎస్సీ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై అర్హత సాధించిన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులని, వారి సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు._"ప్రభుత్వ పాఠశాల మనకు సురక్షితమైన, నాణ్యమైన విద్యకు నమ్మకమైన వేదిక. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి. తల్లిదండ్రులకు, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.పాత వేమవరం గ్రామంలో రూ.14.65 లక్షలతో నిర్మించిన నూతన తరగతి గదులు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, ఎండీఓ రాజు, ఎంఈఓ నాగరాజు, వేమవరం సొసైటీ చైర్మన్ ఏపూరి నాగశ్రీను, డబ్బాకుపల్లి సొసైటీ చైర్మన్ పెంటేల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దామాల పెద్దబాబు, మాజీ ఉప సర్పంచ్ గింజుపల్లి వెంకటరమణ, నంబూరి గణపతి, చెన్న బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్, సామినేని ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి
సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గయ్యపేట జనసేన పార్టీ యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, విమలభాను ఫౌం డేషన్ చైర్మన్ సామినేని విమలభాను, వారి తనయులు యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ తో కేక్ కట్ చేయించి, ఇరువురికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలని, సామినేని ప్రసాద్ బాబు యువతకు ఆదర్శంగా నిలుస్తూ ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



## జగ్గయ్యపేటలో అట్టహాసంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత సామినేని ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు

**పేట ప్రధాన వీధుల్లో జనసైనికుల భారీ ర్యాలీ.**
**50 కేజీల కేక్ కట్ చేసిన నేతలు**
**అన్న క్యాంటీన్ నందు అన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టిన జనసేన నాయకులు**



జగ్గయ్యపేట, ప్రజాభూమి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం, అలానే జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయులుజగ్గయ్యపేట యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు._ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహం నుంచి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీ ర్యాలీగా బయలుదేరారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని జనసేన పార్టీ దిమ్మ వద్ద జనసైనికులు ఏర్పాటు చేసిన 50 కేజీల భారీ కేక్‌ను యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు , సామినేని ప్రశాంత్ బాబు కట్ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసైనికులు సంబరాలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహానికి చేరుకున్నారు. ఆయన తనయుడు, యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో మరింత



ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని ఆయన అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవ లక్ష్యాలతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క జనసైనికుడికి, వీర మహిళలకు, నాయకులకు, అభిమానులకు సామినేని ప్రసాద్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జనసేన శ్రేణులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ కొబ్బరి దినోత్సవం ఘనంగా నిర్వహణ
# కొబ్బరి సాగు విస్తరణ, ఉత్పాదకత పెంపుపై అవగాహన

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకుని కొబ్బరి అభివృద్ధి బోర్డు, కృష్ణా జిల్లా ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అట్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. కొబ్బరి సాగు విస్తరణ, ఉత్పాదకత పెంపు, పాత తోటల పునరుద్ధరణ, అంతర పంటలు, బీమా పథకాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమంలోని ముఖ్య విశేషాలు:వాతావరణ మార్పులు - కొబ్బరి సాగు: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు కొబ్బరి సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచించారు. పొలం గట్లపై కూడా సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందవచ్చని, కొబ్బరి నీరు, నూనె, పాలు, కోప్రా, పీచు, చిప్ప ఆధారిత ఉత్పత్తుల ద్వారా గ్రామీణ ఉపాధి పెరుగుతుందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు: కొబ్బరి అభివృద్ధికి అమలవుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ రెడ్డి పిలుపునిచ్చారు. రైతులకు సబ్సిడీలు & నిధుల పంపిణీ: జిల్లాలో 233 హెక్టార్లలో కొత్తగా కొబ్బరి తోటల ఏర్పాటుకు రూ.37.89 లక్షల సబ్సిడీ అందించామని జిల్లా ఉద్యానశాఖాధికారి జె. జ్యోతి తెలిపారు.పునరుద్ధరణ పథకం కింద 84 హెక్టార్లకు రూ.21.52 లక్షల సబ్సిడీ ఇచ్చారు.ఉత్పాదకత పెంపులో భాగంగా 160 హెక్టార్లకు రూ.33.35 లక్షల విలువైన ఎరువులు, ఇన్‌పుట్లను పంపిణీ చేశారు.కేర సురక్షా బీమా: రూ.43 ప్రీమియంతో రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే ఈ పథకంలో జిల్లాలో 41 మంది నమోదు చేసుకున్నారని జె. జ్యోతి వివరించారు.సాంకేతిక సలహాలు & రకాలు: విజయరాయి ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త & హెడ్ టి. రవికిరణ్ నాణ్యమైన మొక్కల ఎంపిక, నీరు-ఎరువుల యాజమాన్యం మరియు సమగ్ర పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. డెవలప్‌మెంట్ ఆఫీసర్ శరత్ సబ్సిడీ విధానాలను, ఫార్మ్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రఘుతమన్ అధిక దిగుబడినిచ్చే కొబ్బరి రకాలను రైతులకు వివరించారు.మౌలిక వసతులు & రైతు నేతల పిలుపు: నేషనల్ హార్టికల్చర్ బోర్డు సీనియర్ హార్టికల్చర్ ఆఫీసర్ నిఖిల్ మౌలిక వసతుల కల్పనపై మాట్లాడగా, ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ, కొబ్బరి అభివృద్ధి బోర్డు, నేషనల్ హార్టికల్చర్ బోర్డు అధికారులు, శాస్త్రవేత్తలు మరియు పెద్ద సంఖ్యలో కొబ్బరి రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 3 సెప్టెంబరు 2026

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఏలూరులో భారీ బైక్ ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరులో జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో సీనియర్ నాయకులు నారా శేషు, శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఏలూరు 50 డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్, క్లస్టర్ ఇంచార్జిలు, వీర మహిళలు, మెగా అభిమాన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విజయ విహార్ సెంటర్‌లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను ఏలూరు 33వ డివిజన్ విజయ విహార్ సెంటర్‌లో జనసేన నాయకులు కోయ సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్‌కు జనసేన నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు, జనసేన సీనియర్ నాయకులు నారా శేషు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనసైనికులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా,నియోజకవర్గ నాయకులు,డివిజన్, క్లస్టర్ ఇంచార్జిలు,కార్యకర్తలు,వీర మహిళలు,మెగా అభిమాన సంఘాల నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొగ్గు ప్రభావంతో
## చింతలపూడి పరిసరాల్లో దెబ్బతిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి




'నల్ల బంగారం'గా పిలిచే బొగ్గు ప్రాజెక్టుల ప్రభావం చింతలపూడి మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వ్యాపారంపై పడుతున్నట్లు వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళన చెందు తున్నారు.బొగ్గు తవ్వకాల ప్రతిపాదనలు, భూసేకరణపై నెలకొన్న అనిశ్చితి కారణంగా ఇళ్లు, ఖాళీ స్థలాలు, వ్యవసాయ భూముల కొనుగోలు-విక్రయాలు గణనీయంగా తగ్గిపోయిన పరిస్థితి కనిపిస్తోందని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నా రు.గతంలో చిం తలపూడి పరిసర ప్రాంతాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలు, పొలాల కొనుగోలుకు ఆసక్తి చూపిన వారు ప్రస్తుతం బొగ్గు ప్రాజెక్టుల ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై వేచి చూసే ధోరణిలో ఉన్నార ని వ్యాపారులు చెబుతున్నారు.భవిష్యత్తులో భూముల పరిస్థితి, భూసేకరణ పరిధి, పరిహారం తదితర అంశాలపై స్పష్టత వచ్చే వరకు రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పెద్దగా లావాదేవీలు జరిగే అవకాశం లేదని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు.బొగ్గు ప్రాజెక్టులపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాచారం వెలువడి, భూసేకరణ అంశాలపై స్పష్టత వస్తేనే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తిరిగి పుంజుకునే అవకాశం ఉందని స్థానిక వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

## పొలం పిలుస్తోంది'తో రైతులకు అవగాహన.

-వరి పైరుకు పొడతెగులు ముప్పుపై అప్రమత్తత




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారిణి జె. భవాని ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరి పంటలో పురుగులు, తెగుళ్ల నివారణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి పైరు దుబ్బు చేసే దశలో ఉన్నందున పొడతెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని భవాని తెలిపారు. తెగులు సోకినప్పుడు కాండం, ఆకులపై మచ్చలు ఏర్పడి పాము పొడ మచ్చలుగా మారి, తీవ్రత ఎక్కువైతే పైరు ఎండిపోయి దిగుబడిపై ప్రభావం చూపుతుందని వివరించారు. నివారణలో భాగంగా నత్రజని ఎరువులను 3-4 దఫాలుగా వేసుకోవాలని, చేలో మరియు గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలని సూచించారు. హెక్సాకోనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికోనజోల్ 1--2 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు మందా ధ్యానేష్ ఘట్టో, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో

## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతానికి టీడీపీ నేతల సమాలోచన



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే కార్యక్రమానికి పరిశీలకులుగా వెళ్లిన సందర్భంగా స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయంలో స్థానిక టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ,పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని బడేటి రాధాకృష్ణయ్య (చంటి)సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకట సత్య వరప్రసాదరావు (కంప్యూటర్ ప్రసాద్) పాల్గొన్నారు.స్థానిక నాయకులు,పార్టీ శ్రేణులు సమావేశంలో పలు సూచనలు, సలహాలను అందించారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### ఏలూరులో మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏలూరు నగరంలో ఘనంగా నివాళులర్పించారు.ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.మార్కెట్ యార్డు,కోడేలు రోడ్డు, వెన్నవారిపేట,తూర్పు వీధి, ఫిల్ హౌస్ పేట,చిరంజీవి బస్టాండ్,వంగాయగూడెం సెంటర్,ఫైర్ స్టేషన్, సెయింట్ ఆన్స్ కాలేజ్, శనివారపు పేట ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ అందించిన సంక్షేమ పాలనను, పేదలు,బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు.

కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.

## ఘనంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుక పాలకొల్లు లో బుధవారం ఘనంగా జరిగాయి.

పాలకొల్లు పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి 17 వ వర్ధంతి సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గలో పాలకొల్లు పట్టణంలో గాంధీ బొమ్మల సెంటర్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి ఘన నివాళులు అర్పించిన ఇంచార్జి గుడాల గోపాలరావు,స్టేట్ సీఈసీ మెంబర్ గుణ్ణం నాగబాబు ,మాజీ ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ పాలకొల్లు మండల జడ్పీటీసీ నడపన గోవింద రాజు నాయుడు , పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ,ఖండవల్లి వాసు,జోగాడా ఉమామ హేశ్వరావు,స్టేట్ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్రజయసరిత, స్టేట్ అంగన్వాడీ ఉపాధ్యక్షురాలు మద్ద చంద్రకళ మరియు పట్టణ వివిధ స్టేట్/జిల్లా వివిధ అనుబంధ కమిటీ నాయకులు మరియు వార్డు అధ్యక్షులు అందరూ పాల్గొనారు.

## ఈతకోటలో ఘనంగా పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలను రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. పవనిజం సేవా సమితి-వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షుడు గంద్రోతు దుర్గా సురేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో అర్చకుడు ఖండవల్లి శ్రీనివాసాచార్యులు పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం చిన్నారులు, యువకులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవ, నిజాయితీ, ధైర్యసాహసాలకు పవన్ కళ్యాణ్ ప్రతీకగా నిలుస్తూ యువతకు స్ఫూర్తిగా మారారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మిరియాల రాము, జనసేన గ్రామ అధ్యక్షుడు యర్రంశెట్టి రాంమోహన్‌రావు, బీజేపీ గ్రామ అధ్యక్షుడు గంద్రోతు వీరగోవిందరావు, మాజీ సర్పంచ్ మాధవరపు సాయిబాబు, మాజీ ఎంపీటీసీ గంద్రోతు రాజు, జనసేన వీరమహిళ గంద్రోతు దుర్గాదేవి, కూటమి నాయకులు, మెగా అభిమానులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 55వ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరిగాయి. పాలకొల్లు నియోజకవర్గం జనసేన పార్టీ నేత బోనం వెంకట నరసయ్య( చినబాబు) ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, టిడిపి సీనియర్ నేత అంగర రామ్మోహన్ హాజరై మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలో జనసేన పార్టీకి చెందిన యూత్ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి,యూ కపర్తి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, తుల రామలింగేశ్వరరావు, రుద్రరాజు సత్యనారాయణరాజు, బోనం నాని, బోనం శివరామకృష్ణ, మామిడి శెట్టి పెద్ది రాజు, పీతల శ్రీనివాస్, విన్నకోట గోపి, జె రియ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో, మండల నాయకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం రేఖపల్లి వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని రామవరం పంచాయతీలోనీ శబరి రాయిగూడెం, చొప్పల్లి, రామవరం పాడు, చింతరేవుపల్లి గ్రామాల్లోని వైసీపీ నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా ఆ మహానేతకు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల నాయకులు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, బడుగు బలహీన వర్గాల వారితో పాటు రాష్ట్ర ప్రజలకు ఎనలేని కృషి చేసి, రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేతని కొనియాడారు.

## వైఎస్సార్‌కు జలాభిషేకంతో ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి జలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, జలయజ్ఞం ద్వారా సాగునీటి రంగానికి వైఎస్సార్ విశేష సేవలు చేశారని, గోదావరి ప్రాంత కాలువల ఆధునీకరణ, ఏటిగట్ల బలోపేతం, పోలవరం వంటి ప్రాజెక్టులకు ఆయన హయాంలో ఊతం లభించిందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనూ ఏటిగట్ల అభివృద్ధికి నిధులు కేటాయించి వరద సమస్యలను తగ్గించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చి ప్రచారం చేసుకోవడం కంటే ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు, యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు శాఖల వారీగా సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలి

### కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలంలో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రధానంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదే సమయంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం, సానుకూలత (పబ్లిక్ పర్సెప్షన్) తదితర అంశాలపై ముఖ్యమంత్రి వేదికపైనే సమీక్ష నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి తమ శాఖ పనితీరు, పురోగతి, ప్రజల అభిప్రాయంపై పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

గత రెండేళ్ల కాలంతో పాటు గత ఏడాది, గత ఆరు నెలల కాలంలో తమ శాఖపై ప్రజల్లో ఉన్న సానుకూల అభిప్రాయం ఏ విధంగా ఉందో అధికారులు విశ్లేషించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా శాఖపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఉంటే అందుకు గల కారణాలను గుర్తించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన సమాచారంతో నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.పాజిటివ్ పర్సెప్షన్ తక్కువగా ఉన్న శాఖలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో చర్చించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, తాజా గణాంకాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖకు సంబంధించి యూరియా, ఎరువుల లభ్యత, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై పూర్తి వివరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖలో సీజనల్ ధాన్యం కొనుగోళ్లు, రేషన్ పంపిణీ, లబ్ధిదారులకు అందుతున్న సేవల వివరాలతో పాటు ఇరిగేషన్ శాఖ పనితీరు, ప్రాజెక్టులు, సాగునీటి సరఫరా తదితర అంశాలపై సమగ్ర సమాచారం సిద్ధం చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వేదికపై శాఖల వారీగా సమీక్ష జరిగే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పూర్తి సమాచారంతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా గణాంకాలు, నివేదికలు సిద్ధం చేసుకుని ముఖ్యమంత్రి సమీక్షకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.



## పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నుల పంపిణీ చేసిన జనాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**
జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రేఖపల్లి జనసేనికుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న చింతకాయల భావని శంకర్ మాట్లాడుతూ తమ జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు కొంతైనా తోడ్పాటు అందించి నట్లవుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తమ జనసేనాని పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజల కోసం మరింత సేవ చేయాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు భావని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి జనసేన నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శించడానికి వెళ్తున్న
## సిపిఎం నాయకులను అడ్డుకోవడం అప్రజాస్వామికం

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**
ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో నిన్న ముందస్తు చర్యల్లో భాగంగా ఇచ్చిన క్లోరోక్విన్ టాబ్లెట్ల వల్ల అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి బి.కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.వెంకట్, మండల కార్యదర్శి కాకా.అర్జున్, ఆదివాసి అడ్వకేట్ మడివి. రవితేజ, రామారావు, వెంకట్రావు తదితర నాయకులను బాధితుల వద్దకు వెళ్లకుండా బండిరేవు వద్ద పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వి ఆర్ పురం సిపిఎం మండల కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ?అస్వస్థతకు గురైన ప్రజలకు ధైర్యం చెప్పడానికి, పరామర్శించడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం



ప్రజాస్వామ్య విరుద్ధం అని, ప్రజాస్వామ్య పరిపాలనలో ఉన్నామా? లేక నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్పందించడం మంచిది. జిల్లా కలెక్టర్, పి వో లు స్పందించి విచారణ జరుపడాన్ని ఆహ్వానిస్తున్నామని, కానీ బాధిత కుటుంబాలకు నష్టపరిహారం పరిస్థితి ఏమిటని ఆయన అన్నారు. తక్షణమే ఆయా కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో ప్రభుత్వం, పోలీసులు ఇలాంటి ముందస్తు అరెస్టులు, అడ్డంకులు సృష్టించడం సరికాదనీ అన్నారు. వెంటనే సీపీఎం బృందాన్ని అనుమతించాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించి నష్టపరిహారం చెల్లించాలని లేదంటే సి పి ఎం ఆధ్వర్యంలో గొల్లగుప్ప గ్రామానికి అండగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు సోయం. చినబాబు, పంకు.సత్తిబాబు, పూనెం.ప్రదీప్ కుమార్, పొడియం శ్రీరామూర్తి, జల్లి.సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించడానికి వెళ్తున్న సిపిఎం నాయకులను అడ్డుకోవడం అప్రజాస్వామికం

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**
ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో నిన్న ముందస్తు చర్యల్లో భాగంగా ఇచ్చిన క్లోరోక్విన్ టాబ్లెట్ల వల్ల అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి బి.కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.వెంకట్, మండల కార్యదర్శి కాకా.అర్జున్, ఆదివాసి అడ్వకేట్ మడివి. రవితేజ, రామారావు, వెంకట్రావు తదితర నాయకులను బాధితుల వద్దకు వెళ్లకుండా బండిరేవు వద్ద పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వి ఆర్ పురం సిపిఎం మండల కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ?అస్వస్థతకు గురైన ప్రజలకు ధైర్యం చెప్పడానికి, పరామర్శించడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం అని, ప్రజాస్వామ్య



పరిపాలనలో ఉన్నామా? లేక నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్పందించడం మంచిది. జిల్లా కలెక్టర్, పి వో లు స్పందించి విచారణ జరుపడాన్ని ఆహ్వానిస్తున్నామని, కానీ బాధిత కుటుంబాలకు నష్టపరిహారం పరిస్థితి ఏమిటని ఆయన అన్నారు. తక్షణమే ఆయా కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో ప్రభుత్వం, పోలీసులు ఇలాంటి ముందస్తు అరెస్టులు, అడ్డంకులు సృష్టించడం సరికాదనీ అన్నారు. వెంటనే సీపీఎం బృందాన్ని అనుమతించాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించి నష్టపరిహారం చెల్లించాలని లేదంటే సి పి ఎం ఆధ్వర్యంలో గొల్లగుప్ప గ్రామానికి అండగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు సోయం.చినబాబు, పంకు.సత్తిబాబు, పూనెం.ప్రదీప్ కుమార్, పొడియం శ్రీరామూర్తి, జల్లి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే వైసీపీ సభలు.. చేరికల పేరుతో ర్యాలీలు

### టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
కొత్తపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న చేరికల సభలు పార్టీ ఉనికిని చాటుకోవడానికే తప్ప వాస్తవ చేరికలు కాదని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి విమర్శించారు. కొత్తపేట టీడీపీ 28వ యూనిట్ సమావేశం యూనిట్ ఇన్‌చార్జి దేవపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, పేరవరంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ సభ కోల్పోయిన ప్రజా మద్దతును తిరిగి సంపాదించుకునే ప్రయత్నమేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి విందుల పేరుతో సమావేశాలు నిర్వహించి కండువాలు కప్పే సంస్కృతిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. 250 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారని చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, టీడీపీ నుంచి ఒక్క నాయకుడైనా చేరారంటే చూపించాలని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ లొల్ల లాకులు, కాటన్ బ్యారేజ్ గేట్ల ఆధునీకరణ వంటి పనులతో సాగు, తాగునీటి సౌకర్యాలను మెరుగు పరుస్తోందని చెప్పారు. రైతులకు సకాలంలో యూరియా అందించడం, "అన్నదాత సుఖీభవ" నిధులు విడుదల చేయడం ద్వారా రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతుల భూముల విషయంలో జరిగిన ఇబ్బందులను ప్రజలు మరిచిపోలేదని, ఇప్పుడు వాస్తవాలను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు, అవాస్తవాలతో ప్రజలను ఎక్కువ కాలం



మభ్యపెట్టడం సాధ్యం కాదని అన్నారు.

**ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలి**

యూనిట్ ఇన్‌చార్జి దేవపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఓటరు జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 10వ తేదీలోగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బీఎల్‌వోల నుంచి నోటీసులు అందుకున్న వారు అవసరమైన పత్రాలు సమర్పించాలని, ఫారం-7 ద్వారా అభ్యంతరాలు, ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం-8 ద్వారా ఓటు బదిలీ చేసుకునే అవకాశం ఉన్నందున గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కో-క్లస్టర్ ఇన్‌చార్జి బూసి భాస్కరరావు, యూనిట్ కో-ఇన్‌చార్జి తమ్మన ప్రసాద్, కముజు శ్రీనివాసరావు, కొత్తపేట టీడీపీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, బూత్ కన్వీనర్లు రొట్టా రమణ, ముద్రగడ ఫణి, దేవగుప్తపు నాగేంద్ర, చిక్కం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో అట్టహాసంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### భారీ బైక్ ర్యాలీతో సందడి.. రక్తదానం, ఐ బ్యాంక్ ప్రారంభం, అన్నదానం, మొక్కలు-వినాయక విగ్రహాల పంపిణీ.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జనసైనికులు, వీర మహిళలు, కూటమి నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. వాడపాలెంలోని బండారు శ్రీనివాస్ స్వగృహం నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ కొత్తపేట ప్రధాన వీధుల గుండా సాగి పట్టణానికి చేరుకుంది. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన



రక్తదాన శిబిరం, ఐ బ్యాంక్ కార్యక్రమాలను బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు, వినాయకుని ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. తదనంతరం కాపు కళ్యాణ మండపానికి భారీ బైక్ ర్యాలీగా చేరుకున్న జనసేన శ్రేణులు, పిఠాపురంలో జరుగుతున్న సభను పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. ఈ సందర్భంగా జనసేన యువజన విభాగానికి "జై కొట్టు" పేరుతో నామకరణం, లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. చివరగా జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసైనికులు, వీర మహిళల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా ముగించారు. కార్యక్రమం మొత్తం జనసేన నినాదాలతో, బైక్ ర్యాలీలతో, సేవా కార్యక్రమాలతో కొత్తపేట పట్టణం సందడిగా మారింది.

# వేలేరుపాడులో గనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
జనసేన పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, అటవీ శాఖ, మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 55 వ పుట్టినరోజు వేడుకలను జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ ఆధ్వర్యంలో జనసేన నాయకులు వీర మహిళలు, కార్యకర్తల నడుమ అంగరంగ వైభవం నిర్వహించడం జరిగింది. మొదటి ఆదినారాయణ ఇంటి వద్ద కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం ప్రభుత్వ వైద్యాశాలలో రోగులు పాలు రొట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో అవరోధలను ఎదురకుంటూ 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర పోసించడం జరిగింది అని అన్నారు. అయన కి అప్పగించిన శాఖలను సమర్ధవంతంగా నడిపిస్తున్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. అయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుతూ వారికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా నాయకులు



నియోజకవర్గ స్థాయిలో జంగారెడ్డిగూడెం నిర్వహించిన జనసేన సమావేశానికి భారీగా తరలి వెళ్లడం జరిగింది.
ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు పొట్ల మోహన్ దొర, కొవ్వాల క్రాంతికుమార్, మంచర్ల సమ్మయ్య, దేవిరెడ్డి సుధాకర్, మచార్ల వెంకటేశ్వర్లు, లక్ష్మి, శ్రీదేవి, సాంబ, సాయి, శివ, ప్రవీణ్, ఖాదర్, బాలరా జు, విష్ణు, రవితేజ, రాజేష్ కార్యకర్తలు తదిత రులు పాల్గొనడం జరిగింది.

## ఓడలరేవు ప్రమాద మృతుడి కుటుంబానికి మంత్రి నాదెండ్ల మనోహర్ పరామర్శ



**ప్రజాభూమి ప్రతినిధి-అల్లవరం**
అల్లవరం మండలం ఓడలరేవులో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో జనసేన కార్యకర్త ప్రేమ్ కుమార్ మృతి చెందాడు. మృతుడు ప్రేమ్ కుమార్ కుటుంబాన్ని బుధవారం మంత్రి నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. బెండమూర్లంకలోని బాధిత కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ బాధిత కుటుంబానికి అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటాయని చెప్పారు. ప్రేమ్ కుమార్ మృతిపై కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మంత్రి నాదెండ్ల వెంట పి. గన్నవరం ఎమ్. ల్. ఏ. రెడ్డి సత్యనారాయణ ఉన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యపై పీవో కు కొండరెడ్లు వినతిపత్రం



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**
మండలంలోనీ కల్తునూరు, జీడిగుప్ప గ్రామంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాని నిర్వాత కొండరెడ్డి గిరిజనులతో ప్యాకేజీ గురించి, దారపల్లి గ్రామంలోనీ పి టి టి జి కొండరెడ్లకు మంజూరైన ప్రధానమంత్రి గృహాల నిర్మాణం మధ్యలో ఆగినందుకు, గ్రామానికి రహదారి గురించి చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో బుధవారం సమస్యలతో కూడిన వినతిపత్రం ను ఆదివాసి కొండరెడ్ల సంఘం జిల్లా నాయకుడు ముర్ల కనకా రెడ్డి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ముర్ల కనకా రెడ్డి మాట్లాడుతూ కల్తునూరు, జీడిగుప్ప గ్రామ గిరిజనులు కొందరికి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందక బాధితులు ఇబ్బంది పడుతున్నారని, అలాగే జీడిగుప్ప పంచాయతీ దారపల్లి గ్రామంలోనీ పి టి టి జి కొండరెడ్లకు మంజూరైన ప్రధానమంత్రి గృహాల నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని, అదేవిధంగా ఈ గ్రామానికి రహదారి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీరి సమస్యలను పీవో దృష్టిలో ఉంచుకుని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెచ్చేల రంగారెడ్డి, అందాల శ్రీరామ్ మూర్తి రెడ్డి, సోడే చిరంజీవి, ఆర్ అండ్ ఆర్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**
తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు, జనసైనికులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు చెవ్వూరి బంగార్రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి బాలకృష్ణ, కవల రామాంజనేయులు, చెవ్వూరి రాము, రేగాడమిల్లి పండు, గర్భపు శేఖర్ తదితర జనసేన నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## జన హృదయానేతకు ఘన నివాళి



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**
కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్టు సుబ్బారావు, మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు పాల్గొని వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

ప్రజాభూమి



# వైఎస్సార్ చేసిన మేలు చిరస్మరణీయం

## పేదల గుండెల్లో భరోసా నింపిన మహానేత వైయస్సార్

## -:మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్





ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలోని మహానేత వైయస్సార్ విగ్రహానికి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా డా. సాకే శైలజానాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి, కృష్ణానది జలాలతో మహానేత వైయస్సార్ విగ్రహానికి జలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పంపిన చేసి, వైస్సార్సీపీ శ్రేణులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన జలదాత మహానేత దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి, శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ అన్నారు. వైఎస్సార్ చేసిన మేలు ప్రజలు తరతరాలుగా గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ పేరు చెబితే పేదల గుండెల్లో భరోసా కనిపిస్తుందని, ఆయన పాలన సంక్షేమానికి చిరునామాగా నిలిచిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలిపారు.

# ఇంటికే రావాల్సిన రేషన్ బియ్యం ఎక్కడ..?

## అధికారులు పట్టించుకోవడం లేదు

## అవ్వా తాతలు, వికలాంగుల ఆవేదన.



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం లో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దకే రేషన్ బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం రేషన్ బియ్యం అందించాల్సి ఉండగా, తమకు మాత్రం ఇంటి వద్దకు రేషన్ బియ్యం అందడం లేదని అవ్వా తాతలు, వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వయోభారం,అనారోగ్య సమస్యలు, నడవలేని పరిస్థితుల కారణంగా రేషన్ దుకాణాలకు వెళ్లడం తమకు ఎంతో కష్టంగా మారుతోందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం నిజంగా అర్హులైన వృద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

"మేము రేషన్ కోసం బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాం... ఇంటి వద్దకే అందిస్తామని చెప్పినా బియ్యం రావడం లేదు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శింగనమల మండలంలో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్ద రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి ఇంటి వద్దే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పేదల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్సార్.

## .వైఎస్సార్ సేవలు, ఆశయాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం.

## శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.



ప్రజాభూమి, పుట్లూరు.

దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అనంతపురంలోని తన నివాసంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలు, రైతులు, విద్యార్థుల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చిన మహానేతగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ భౌతికంగా దూరమైనా.. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల కోసం చేసిన సేవలు నేటికీ ఆయనను ప్రజల హృదయాల్లో సజీవంగా నిలుపుతున్నాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తండ్రి బాటలో ప్రజా సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న ప్రయాణానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు.

# పథకాలు అంటేనే గుర్తుకు వచ్చే వ్యక్తి

## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పుట్లూరు మండల కేంద్రంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి విగ్రహానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ వైయస్సార్ అంటే ఒక పేరు కాదు కోట్లాదిమంది గుండెల్లో నిలిచిపోయే భావోద్వేగం అని ఆయన తెలిపారు. పేదవాడి బాధను తన బాధగా భావించిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని రైతు కన్నీటిని తుడిచిన మహానేత ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన ప్రజా నాయకుడని కొనియాడారు. అధికారం కోసం కాదు ప్రజల కోసం పనిచేసిన నాయకత్వం వైయస్సార్ ది అని ఆయన దూరమైన ఆయన ఆశయాలు, ఆయన చూపిన మార్గం, చేసిన మేలు ప్రజలపై చూపిన ప్రేమ ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనగానే గుర్తుకు వచ్చేవి సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని వాటిలో ఆరోగ్యశ్రీ, 108 వాహనం, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్తు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలు ఉన్నాయని ఆయన ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసే దమ్మున్న వ్యక్తి ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కావున రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీనీ అధికారంలోకి తీసుకొని వచ్చి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కావున ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జూమర్ భారత్ అగ్రికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్' స్టార్టప్ కార్యాలయం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురము స్పోక్‌లో వ్యవసాయ రంగానికి చెందిన 'జూమర్ భారత్ అగ్రికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్' స్టార్టప్ కార్యాలయాన్ని నాబార్డ్ ఏజీఎం కే. అనురాధ, స్పోక్ సీఈఓ డా. హఫీజ్ భాష, హెడ్ ఇన్క్యుబేషన్ డా. సల్మాన్ సమక్షంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కే. అనురాధ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో సాంకేతికత, నూతన ఆవిష్కరణలను వినియోగిస్తూ రైతులు--వినియోగదారుల మధ్య ప్రత్యక్ష మార్కెట్ అనుసంధానాన్ని ఏర్పరచే స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతులు పండించిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంపొందించేందుకు ఇటువంటి వినూత్న వ్యాపార నమూనాలు దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేయడం వల్ల మధ్యవర్తులపై ఆధారపడటం తగ్గడంతో పాటు, తాజా నాణ్యమైన ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత మార్కెటింగ్ విధానాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ఇలాంటి స్టార్టప్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్టార్టప్ వ్యవస్థాపకుడు జయ కృష్ణ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేయాలనే లక్ష్యంతో సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ వేదిక ద్వారా రైతుల నుంచి ఉత్పత్తులను సేకరించి, వినియోగదారులకు సౌకర్యవంతంగా అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. ఈ సేవల ద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభించడంతో పాటు, వినియోగదారులకు తాజా, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, కమ్యూనిటీ గేట్ల వద్ద నివసించే కుటుంబాలకు ఈ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో తమకు అవసరమైన ఉత్పత్తులను ఆర్డర్ చేసుకుని సులభంగా పొందేలా సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. అనంతపురము స్పోక్ సీఈఓ డా. హఫీజ్ భాష మాట్లాడుతూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలిచే స్టార్టప్‌లకు అవసరమైన ఇంక్యుబేషన్, మార్గదర్శకత్వం, మార్కెట్ అనుసంధాన సహకారాన్ని అందించడంలో ఆర్ టి ఐ హెచ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ, రైతులు మరియు స్టార్టప్‌లకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం నాబార్డ్, ఆర్ టి ఐ హెచ్ ప్రతినిధులు భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ప్రతిభావంతులైన ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు ప్రతిపాదించిన అగ్రికొ హార్ట్ కార్యక్రమానికి నాబార్డ్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఏజీఎం కే. అనురాధ తెలిపారు. వ్యవసాయ ఆధారిత స్టార్టప్‌లకు శిక్షణ, మార్గదర్శకత్వం, మార్కెట్ అనుసంధానం వంటి అంశాల్లో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏ జి ఎం కే. అనురాధ, ఆర్ టి ఐ హెచ్ అనంతపురము స్పోక్ సీఈఓ డా. హఫీజ్ భాష, హెడ్ ఇన్క్యుబేషన్ డా. సల్మాన్, ఆర్ టి ఐ హెచ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వం

## -రజతోత్సవ కానుకగా పాంచజన్యలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు-పాఠశాల అధ్యక్షులు డా. పి.ఎస్. శ్రీనివాసులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందడంతో పాటు మెదడు చురుకుగా పనిచేస్తుందని పాంచజన్య పాఠశాల అధ్యక్షులు డా. పి.ఎస్. శ్రీనివాసులు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన వసతులను కల్పించడమే లక్ష్యంగా పాఠశాల రజతోత్సవ కానుకగా నూతన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హిందూపురంలోని పాంచజన్య పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని బుధవారం ఆత్మీయ అతిథులు కట్టా హరీష్ బద్రీనాథ్, కట్టా గిరీష్ బద్రీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. పి.ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. నూతన క్రీడా ప్రాంగణంలో కోకో, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలు ఆడుకునేందుకు అనువైన సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రాంగణాన్ని వినియోగించుకుని క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడా ప్రాంగణ ప్రారంభోత్సవంలో హిందూపురం ఎంఈఓ హెచ్. గంగప్ప, పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్ పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలికారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎంఈఓ హెచ్. గంగప్ప మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు పాఠశాల యాజమాన్యం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్‌కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, వ్యాయామ ఉపాధ్యాయులు ఇర్ఫాన్, దుర్గాప్రసాద్, రూబియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫళని నగర్ వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## -ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఇరిగేషన్ ఇంజినీర్ల క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వర్షాకాలంలో సూరప్పకుంట చెరువు నిండడంతో ఫళని నగర్‌లోని పలు నివాస ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు టిడిపి 6వ క్లస్టర్ ఇన్‌చార్జి ఇందాద్ తెలిపారు. ప్రతియేటా వర్షాలు కురిసినప్పుడు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లతో బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, సురేంద్ర సహకారంతో 6వ క్లస్టర్ ఇన్‌చార్జి ఇందాద్ ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లను పిలిపించి ఫళని నగర్‌లోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. చెరువు నుంచి వస్తున్న నీటి ప్రవాహం, డ్రైనేజీ పరిస్థితి, నీటిని ఇతర మార్గాల్లో మళ్లించే అవకాశాలను పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజినీర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఇంజినీర్ నాగార్జున ఫళని నగర్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించి నీటి ప్రవాహం, డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితులను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. సమస్య తీవ్రతను అంచనా వేసి శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలన చేశారు. అనంతరం ఇందాద్ ఫళని నగర్ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ నీరు ఇళ్లలోకి చేరడంతో ఎదురవుతున్న ఇబ్బందులను స్థానికులు వివరించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఇందాద్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వర్షపు నీటి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఎస్. అమన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల లెక్కల్లో పారదర్శకతే కీలకం

## -మన డబ్బులు--మన లెక్కలు తో ప్రతి లావాదేవీ నమోదు చేయాలి

## -సంఘాల బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేయాలి -డీఎంసీ గంగులయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతతో పాటు రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని డీఎంసీ గంగులయ్య సూచించారు. సంఘాల పనితీరును మెరుగుపరిచి వాటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి సభ్యురాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. శ్రీ గణేష్ ఎస్ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపేటలో ఎస్ఎల్ఎఫ్ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఎంసీ గంగులయ్య, సీఓ, టీఎల్ఎఫ్ పాత కార్యవర్గ సభ్యులు, టీఎల్ఎఫ్ వనరుల వ్యక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంసీ గంగులయ్య మాట్లాడుతూ, మహిళా సంఘాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమన్నారు. 'మన డబ్బులు--మన లెక్కలు' అనువర్తనాన్ని ప్రతి సంఘం సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. సంఘాల పొదుపులు, రుణాలు, తిరిగి చెల్లింపులు తదితర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, సభ్యులందరికీ అనువర్తన వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల నెలవారీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమావేశాలకు హాజరయ్యే సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు ప్రతి సభ్యురాలి పొదుపు వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. సంఘ సభ్యులకు మంజూరైన రుణాలు, వాటి తిరిగి చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. సమాఖ్యలకు సంబంధించిన నిర్వహణ పుస్తకాలు, ఇతర రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని డీఎంసీ సూచించారు. ఏ వివరాలు కూడా పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయి వనరుల వ్యక్తులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సంఘాలు బలపడితేనే సభ్యుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని, మహిళలు ఆర్థికంగా స్వావలంభన సాధించేందుకు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఎల్ఎఫ్ కార్యకలాపాల పురోగతి, మహిళా సంఘాల అభివృద్ధి, సభ్యుల సాధికారత, సంఘాల బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ సేవలను మహిళా సంఘాలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని, లెక్కలు--రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సరస్వతి, నర్మదా, సిఓ లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రీసర్వే పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..



ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

రీసర్వే పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బెలుగుప్ప మండల కేంద్రంలో రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి 6వ విడత పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, రీసర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బెలుగుప్ప తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మ్యుటేషన్లు, పిజిఆర్ఎస్ దరఖాస్తులు మరియు దస్త్రాల పరిష్కారాన్ని పరిశీలించారు. ?ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ గురు బ్రహ్మ, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేద్దాం

## -వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అభివృద్ధి ప్రదాత, సంక్షేమ విధాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని హిందూపురం నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుధవారం హిందూపురం పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్పించిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వేణురెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం వద్ద వేణురెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు మధుమతి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా, షాజియాబాను, రామ్మూర్తి, రాము, నక్కలపల్లి శ్రీరాంరెడ్డితో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# నేడు చిన్నమల్లేపల్లిలో ఒక నెల ఒక గ్రామం

## - తాసిల్దార్ బాలమ్మ



ప్రజా భూమి పుట్లూరు

పుట్లూరు మండలం చిన్న మల్లేపల్లి గ్రామం రైతులకు అందరికి జిల్లా కలెక్టర్, అనంతపురం వారి ఆదేశాల మేరకు నేడు అనగా 03.09.2026 తేదిన 3 వ గురువారం శీఅవ ఎశీత్ప్ర శీఅవ జఱశ్రీశ్రీఓస్త్రవ ఒక నెల ఒక విలేజ్ 4 సందర్శించు సందర్భంగా చిన్న మల్లేపల్లి గ్రామం లో అన్ని శాఖ లకు సంబందించిన అధికారులు హాజరై గ్రామ ప్రజలు నుండి దరఖాస్తు లను స్వీకరించి తగు చర్యలు తీసుకుంటా రని తహసిల్దార్ బాలమ్మ తెలియజేయడమైనది. కావున అన్ని శాఖలకు సంబందించిన అధికారులు తప్పకుండ హాజరై కార్యక్రమం ను జయప్రదం చేయవలసినదిగా తహసిల్దార్ సూచించారు.

# మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఎదిగితేనే సమాజ ప్రగతి..! - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### బాలికల చదువును ఆపి.. బాల్య వివాహాలు చేయొద్దు -మహిళా సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి,జమ్మలమడుగు: మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు ఆరోగ్యం, విద్య, భద్రత, సామాజిక అంశాలపై అవగాహన పెంచుకున్నప్పుడే కుటుంబం, గ్రామం, సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డీఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహిళాబాగు--సంభాషణ' కార్యక్రమానికి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో ముఖాముఖి సంభాషించిన కలెక్టర్.. మహిళా ఆరోగ్యం, పోషకాహారం, బాలికల విద్య, బాల్య వివాహాల నివారణ, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి, బ్యాంకు రుణాలు, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. మహిళల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను అర్హులైన ప్రతి మహిళకు చేరువ చేయడం, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడమే 'మహిళాబాగు--సంభాషణ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

**పథకాలు అందడంతో పాటు సద్వినియోగం చేసుకోవాలి..**

ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన కుటుంబాలకు దాదాపు అన్ని పథకాలు చేరుతున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో పథకం ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో కొంత అంతరం ఉంటోందన్నారు. 'మహిళాబాగు--సంభాషణ' వంటి కార్యక్రమాల ద్వారా ఆ అంతరాన్ని తొలగించి, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చేయడమే లక్ష్యమన్నారు.

**మహిళలు సొంత కాళ్లపై నిలబడాలి...**

మహిళలు కేవలం రుణాలు తీసుకుని తిరిగి చెల్లించే స్థాయిలో కాకుండా, ఆ రుణాలను పెట్టుబడిగా మలచుకుని సొంతంగా నిలబడటంతో పాటు మరో ఇద్దరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**మహిళల ఆరోగ్యంపై కుటుంబాల్లో మార్పు రావాలి..**




మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ సూచించారు. కుటుంబంలో భర్త, పిల్లలు, అత్తమామలు భోజనం చేసిన తర్వాత మహిళలు భోజనం చేసే పరిస్థితి ఇప్పటికీ అనేక ఇళ్లలో ఉందన్నారు. మహిళలు అందరికంటే ముందుగా లేదా కుటుంబ సభ్యులతో సమానంగా కూర్చొని భోజనం చేయాలని సూచించారు.

**మహిళా సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే**

ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా మహిళలకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

**మహిళా సాధికారతకు డీఆర్డీఏ, మెప్మా నిరంతర సహకారం: పీడీ**

డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన కోసం డీఆర్డీఏ, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల సమస్యలను తెలుసుకుని, అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ సేవలు, పథకాలను చేరవేయడం, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో 'మన లెక్కలు--మన డబ్బులు' కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సంబంధిత పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, యువ నాయకుడు భూపేష్‌రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, ఎల్‌డీఎం జనార్దన్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, గైనకాలజిస్టు డా. విజయలక్ష్మి, డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో టన్నెల్ బ్రేక్ థ్రూ ఘనవిజయం

### పోరుమామిళ్ల, సీతారామపురం అటవీ ప్రాంతంలో 3.68 కిలోమీటర్ల సొరంగ మార్గ నిర్మాణంలో కీలక మైలురాయి

### బెంగళూరు--విజయవాడ ఎకనామిక్ కారిడార్ ప్యాకేజీ--09లో 900 కోట్లతో చారిత్రాత్మక ఘట్టం

ప్రజాభూమి పోరుమామిళ్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రతిష్టాత్మకంగా 900 కోట్లతో చేపట్టిన బెంగళూరు--విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో మరో కీలక మైలురాయి నమోదైంది. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం, పోరుమామిళ్ల--సీతారామపురం అటవీ ప్రాంతంలోని కొండను ఛేదిస్తూ నిర్మిస్తున్న భారీ రహదారి టన్నెల్‌లో బ్రేక్‌థ్రూ విజయవంతంగా పూర్తయింది. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ పీకేజీ--09 పరిధిలో నిర్మాణం జరుగుతోంది. మొత్తం 3.68 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న ఈ టన్నెల్ ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాధాన్యత కలిగిన నాలుగు వరుసల రహదారి సొరంగ మార్గాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ విజయవాడ ప్రాంతీయ అధికారి జి. హరికృష్ణ, మ్యాక్స్ ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్లు ఫణి కుమార్ రెడ్డి, రాజు మాట్లాడుతూ రవాణా రంగానికి కొత్త దిశ బెంగళూరు--విజయవాడ ఎకనామిక్ కారిడార్ పూర్తయిన తరువాత దక్షిణ భారత దేశంలోని ప్రధాన నగరాలు, పారిశ్రామిక ప్రాంతాలు మరియు వ్యాపార కేంద్రాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ముఖ్యంగా కొండలు, అటవీ ప్రాంతాల గుండా ప్రయాణించే వాహనాలకు ఈ టన్నెల్ ద్వారా మరింత సౌకర్యవంతమైన మార్గం అందుబాటులోకి రానుంది. ఈ రహదారి అభివృద్ధి వల్ల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణాకు కూడా ప్రయోజనం చేకూరనుందని భావిస్తున్నారు. ప్రాంతీయ అభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలు, పారిశ్రామిక రంగం మరియు రవాణా సదుపాయాల అభివృద్ధికి ఈ ఎకనామిక్ కారిడార్ కీలకంగా మారనుంది. పోరుమామిళ్ల ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు పొందుతుందన్నారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా పిడి అశోక్ కుమార్ రెడ్డి, ఒంగోలు జిల్లా పీడీ అనిల్ కుమార్ రెడ్డి, టి ఎల్ రమేష్, ప్లానింగ్ మేనేజర్ హరీష్ కుమార్, ప్లానింగ్ ఇంజనీర్లు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టు అధికారులు కార్మికులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.




## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ప్రజా భూమి పోరుమామిళ్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేదల పాలిట పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కడప జిల్లా కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, భారీ పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక నివాళులు అర్పించారు. జోహార్ వైఎస్సార్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ అందించిన ప్రజా సంక్షేమ పాలనను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాజీ ప్రభుత్వం సలహాదారు. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి నివాళులర్పించారు.



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్లలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి. చల్లగిరిగల దేవస్థానం దగ్గర ఉన్న వైయస్సార్ ఆలయంలోని విగ్రహానికి. సిద్ధవరం పంచాయతీ అగ్రహారం గ్రామంలో ఉండే విగ్రహానికి. కొరపాటి పల్లి పంచాయతీ కాలువ కట్ట దగ్గర ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. కె రమణారెడ్డి. దశరథరామిరెడ్డి. అంబవరం రమణారెడ్డి. లక్ష్మి రెడ్డి. జెకె. గొడుగు మస్తాన్. గొడుగు బాబు. పి పెద్ద బాలయ్య. కృష్ణారెడ్డి వెంకటసుబ్బయ్య. గోపాల్ రెడ్డి. రమణయ్య. ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడిని ఆయన ప్రవేశపెట్టిన .ఫీజు రీఎంబర్స్ మెంట్ . ఆరోగ్యశ్రీ. ఉచిత విద్యుత్. పవల వడ్డీకే రైతులకు . డ్వాక్రా మహిళలకు.రుణాలు. రుణమాఫీ. ఇంకా అనేక రకాలైన సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన తెలుగు ప్రజలందరూ ఈరోజు ఆయనను స్మరించుకుంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని. ఆయన చనిపోయిన పుడు ఆ బాధను తట్టుకోలేక వందలాదిమంది అభిమానులు చనిపోవడం జరిగిందని. దేశంలో కానీ ప్రపంచంలో కానీ ఒక నాయకుడు చనిపోతే ఇంత మంది గుండె లు ఆగి చనిపోవడం చరిత్రలోనే లేదని వైఎస్ఆర్ యుగపురుషుడని అటువంటి నేత అరుదుగా పుడతారని. తండ్రికి తగ్గ తనయునిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ పథకాలను తండ్రిలాగే అమలు చేశారని. ఇప్పుడు చంద్రబాబు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి సూపర్ సిక్స్ లోని పథకాలను అమలు చేయకపోవడం రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం. సంపద సృష్టిస్తాను అని చెప్పారని. ఇప్పుడు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని చెప్పడం జరిగిందని. ప్రజలందరూ గమనిస్తున్నారని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలకు ఇది శాపంగా మారిందని. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని నాగార్జునరెడ్డి అన్నారు.

## శ్రీ నందీశ్వర ఆలయ సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్ - ఆలయ మర్యాదలతో ఆహ్వానం.. ప్రత్యేక పూజలు




ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ నందీశ్వర ఆలయ సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్, సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీర, వైసీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి వీర ప్రతాప్‌రెడ్డి బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్‌రెడ్డి వారికి ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అర్చకుడు కృష్ణస్వామి నేతృత్వంలో నందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కట్టడాలు, ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని వారు కొనియాడారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- మదర్ తెరిసా అనాథాశ్రమంలో వృద్ధులకు కేక్, అల్పాహారం పంపిణీ**
**- జనసేన పార్టీ పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు పోతిరెడ్డి చలపతి**

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం) కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం వేంపల్లెలోని పాత గండి రోడ్డులో ఉన్న మదర్ తెరిసా అనాథాశ్రమంలో జనసేన పార్టీ పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు పోతిరెడ్డి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు కేక్ పంపిణీ చేయడంతో పాటు ఉదయం అల్పాహారం అందించారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సూర్యనారాయణ, గురప్ప, మారుతి ప్రసాద్, బాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన




ప్రజాభూమి పోరుమామిళ్ల : శ్రీ అవధూతకాశినాయన మండలంలో వరికుంట్ల గ్రామంలో యోగా నంద ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గుడివేం శ్యామ్ సుందర్ రాజు ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు, బాలింతలకు, గర్భి ణీ స్త్రీలకు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరంతో పాటు పౌష్టికాహా రానికి సంబంధించిన కిట్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యూనిడోస్ కాంట్రాయల్ హంబ్రే ప్యూర్టో రికో (ఆకలికివ్యతి రేకంగా ఐక్యంగా, ప్యూర్టో రికో) వారి ఆర్థిక సహాయంతోఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైన్స్ క్లబ్ వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ రంగనాథ రెడ్డి, ఎన్జీవోస్ ఫెడరేషన్ వైఎస్ఆర్ కడపజిల్లా అధ్యక్షులు ఎన్.ఆనంద్ బాబులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుశాంత్,డాక్టర్ అనిల్ కుమార్ లు వైద్య చికిత్సలు అందించారు. ఈసందర్భంగా డాక్టర్ రంగనాధ్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరు సంవత్సరాల్లో పిల్లలు మంచి పౌష్టికా హారంతీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు రక్తం వృద్ధిచెందే ఆహార పదార్థా లు ముఖ్యంగా పాలు బెల్లంతో చేసిన పదార్థాలు ఆకుకూరలు వివిధ కూరగాయలను, పండ్లు అధికంగా తీసుకోవాలని సూచిం చారు. అన్నిటికంటే ముఖ్యంగా మనసుప్రశాంతంగాఉంచుకోవాన్నారు. ఈకార్యక్రమంలో లంలోవరికుంట్లగ్రామంలోయోగా నంద ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గుడిమేశ్యామ్ సుందర్ రాజు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు - బైక్ ర్యాలీ నిర్వహణ

**- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ**
**- జనసేన పార్టీ పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్**



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం), జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను స్థానిక పట్టణంలో జనసేన పార్టీ కడప పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ యువజన విభాగాన్ని ఆవిష్కరించి, దాని ఉద్దేశాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ఆన్‌లైన్‌లో పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ వివరించారని ఆయన తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు యువజన విభాగం కీలకంగా పనిచేస్తుందని దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగ మల్లిఖార్జున, శ్రీను, హరినాథ్, చెన్నకృష్ణా రెడ్డి, గణేష్, వెంకటేష్, దేవరాజు, రమేష్, లోకేష్, కిరణ్, మురళి, శివ, రామాంజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో జనసేన నాయకులు, అభిమానుల సందడి**



సిద్ధవటం, ప్రజాభూమి: జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సిద్ధవటం మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆధ్వర్యంలో రాజంపేటలో నిర్వహించిన మహా బైక్ ర్యాలీకి మండలం నుంచి వందలాది మంది యువకులు తరలివెళ్లారు. జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో ఉప్పరపల్లె గిరిజనుల కాలనీలో మహిళల సమక్షంలో డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం గిరిజన మహిళలకు చీరలను కానుకగా అందజేశారు. పార్వతీపురం గ్రామంలోని ఎస్.పి.బి.వి.డి. సభా హైస్కూల్‌లో విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన నాయకుడని, ఉపముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, అటవీశాఖ వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవా గుణాన్ని అలవరచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, యాగల చంద్రకాంత్, వర్ది వినోద్, పుత్తా సుధీర్ రాయల్, మా భాష, వెంకటేశు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అతికారి క్రిష్ణ ఆద్వర్యంలో డిప్యూటీ సీఎం పవణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**- రాజంపేటలో భారీ బైక్ ర్యాలీ**



రాజంపేట, ప్రజాభూమి: జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజంపేట పట్టణంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తోట కళ్యాణ మండపం వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 600--700 బైకులు పాల్గొన్నాయి. ర్యాలీ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు, పొట్టి శ్రీరాములు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తోట కళ్యాణ మండపంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అతికారి కృష్ణ ఆధ్వర్యంలో 55 కిలోల భారీ కేక్‌ను జనసేన నాయకులు, వీరమహిళల సమక్షంలో కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, కేఎస్ నరసింహ, కోరముట్ల హరి, బీజేపీ నాయకుడు పొట్టపోగుల ఆదినారాయణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ జయకృష్ణ, స్కూల్ అధినేత శంకర్, ఎంఎల్ నరసయ్య, అదృష్ట, మోహన్, వాసు, కేదారనాథ్, కొట్టే శ్రీహరి, గుగ్గిల వెంకటేష్, సుందుపల్లి ఓబులేష్, పోలిశెట్టి శ్రీను, మల్లెం సుబ్బయ్య, నల్లెంశెట్టి రఘుపతి, వీరయ్య ఆచారి, గిరీష్, మల్లేశ్వరరెడ్డి, సోమేష్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేద్దాం

**- శ్రీకృష్ణాలయంలో 4న ప్రత్యేక పూజలు, అన్నదానం, ఉట్టి కొట్టే కార్యక్రమం**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వడ్డెర వీధిలో ఉన్న శ్రీకృష్ణాలయంలో సెప్టెంబర్ 4న శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు దేరంగుల రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని రామాంజనేయులు కోరారు.

# ఘనంగా ప్రారంభమైన అగ్రి ఎక్స్‌పో , కిసాన్ మేళా

**రైతుల కోసం సుమారు 40 స్టాల్స్ ఏర్పాటు.**

**కిసాన్ మేళాలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ...తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్.**

ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట). తిరుపతి జిల్లా నాయుడుపేటలో పట్టణంలోని ఏ.ఎల్.సి.ఎం గ్రౌండ్ వద్ద అగ్రి ఎక్స్‌పో ఽ కిసాన్ మేళా కార్యక్రమం జరిగింది.రైతుల కోసం సుమారు 40 స్టాల్స్ ఏర్పాటు చేశారు. కిసాన్ మేళాలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. సాంకేతికతతో వ్యవసాయాన్ని పండుగ చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. తిరుపతి జిల్లా ?నాయుడుపేట పట్టణంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా – 2026' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అవగాహన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుమారు 40



కి పైగా వ్యవసాయ స్టాల్స్‌ను ఎమ్మెల్యే డా. విజయశ్రీ, జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ ప్రదర్శనలో ఉంచిన ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, డ్రోన్ల వినియోగం, నూతన యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ టెక్నాలజీ ప్రదర్శన రైతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం సభను





ఉద్దేశించి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో, వ్యవసాయాన్ని దండగ కాదు పండుగ అని నిరూపించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం అరకొరగా రూ.13,500 ఇస్తే, మన ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది కూడా 'అన్నదాత సుఖీభవ' కింద రూ. 20,000 అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. రాత్రి వేళల్లో రైతుల కష్టాలు తీర్చేందుకు పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, సాగునీటి కోసం కొత్తగా లక్షకు పైగా ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం," అని వివరించారు. అలాగే, రైతులపై పెట్టుబడి భారం పడకుండా ఆధునిక డ్రోన్లపై 80-90 శాతం భారీ సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తోందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. రైతులు ఈ నూతన సాంకేతికతలను అందిపుచ్చుకుని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు - ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ,అనంతరం అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి(నాయుడుపేట) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుధవారం సూళ్లూరుపేట నియోజకవర్గం,నాయుడుపేటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో పాటు జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ ) చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు,వీరమహిళలు, యువత బైక్ ర్యాలీలో పాల్గొని పార్టీ జెండాలను చేతబట్టి జనసేనానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. గాంధీ మందిరం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీదర్గా,అంబేద్కర్ విగ్రహం, అమరావతి సర్కిల్ మీదుగా నాయుడుపేట జనసేన పార్టీ కార్యాలయం



వరకు ఉత్సాహభరితంగా నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ ఈ డి స్క్రీన్ లో జనసేన పార్టీ పి ఏ సీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతతో అనుసంధానమయ్యారు. ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం లోగో, గీతం ఆవిష్కరణ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో విజయానికి కీలకమైన నాయకత్వాన్ని అందించిన వారిలో పవన్ కళ్యాణ్ పాత్ర అత్యంత ముఖ్యమైనదని తెలియజేశారు. ఆయన రాజకీయ ప్రయాణం మనకు ఒక విషయాన్ని నేర్పిందన్నారు. ఓటమి వచ్చినా వెనక్కి తగ్గకూడదు. ఎన్ని అవమానాలు ఎదురైనా సిద్ధాంతాన్ని వదులుకోకూడదు. ప్రజల కోసం నిలబడితే ఒకరోజు ప్రజలే అండగా నిలుస్తారు. అదే పవన్ కళ్యాణ్ పోరాట స్ఫూర్తి అని కొనియాడారు. జనసైనికుడికి పదవి ముఖ్యం కాదు. పవర్ ముఖ్యం కాదు. డబ్బు ముఖ్యం కాదు. ప్రజల కోసం పనిచేయడం ముఖ్యం. పార్టీ సిద్ధాంతాలను కాపాడటం ముఖ్యం. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్మించడం ముఖ్యం అని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయాన్ని అర్థం చేసుకుని క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిదన్నారు.

పదవులు తుచ్ఛం...ప్రజాసేవే లక్ష్యం! స్వార్థం కాదు... సమాజ హితం మన ధ్యేయం! అని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన 6మండలాలు 2 మున్సిపాలిటీల జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నాయుడుపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు చిరస్మరణీయం

**బి.ఎన్. కండ్రిగలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం**

**- ముఖ్య అతిథిగా నూకతోటి రాజేష్**

ప్రజా భూమి ప్రతినిధి :- బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మణి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్యార్థుల భవిష్యత్తు కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించిన మహానేతగా ఆయనను కొనియాడారు. సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి మారుపేరుగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయడమే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఆయన సంక్షేమ పాలన నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు

**-వర్ధంతి వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం నెన్నూరు, సూరా వారి పల్లి గ్రామాలలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మహానేత వైఎస్ఆర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి–నెన్నూరులో మహా నేత వైఎస్ఆర్ విగ్రహం వద్ద బెలూన్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. సూరావారిపల్లి గ్రామంలో పచ్చుటి పందిరి కింద కొలువైన మహానేత



వైఎస్ఆర్ విగ్రహం కు పుష్పాంజలి ఘటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి–వైఎస్ఆర్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మహానేత వైఎస్ఆర్ మరణం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలసి సంతాపం తెలిపారు. మహానేత వర్ధంతి వేడుకల్లో అల్పా హారం పంపిణీ చేశారు గ్రామస్తులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి ఆప్యాయంగా పలుకరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం భారత దేశానికి తీరని లోటు మహానేత ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో అధికారంలోకి వచ్చిన జగనన్న గత ఐదేళ్లు సంక్షేమ పాలన అందించారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఆ సంక్షేమాన్ని ప్రజలకు దూరం చేసిందన్నారు.–ప్రజలు మోస పోయామని తెలుసుకున్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అది చంద్రగిరి నియోజకవర్గం నుంచే మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**సంక్షేమ పాలనను గుర్తుచేసుకున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వాకాడు మండలం ముట్టెంబాక గ్రామపంచాయతీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి (భక్తవత్సల రెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు భక్తవత్సల రెడ్డి, గ్రామపంచాయతీ నాయకులు, కార్యకర్తలు, వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్వర్ణముఖి బ్యారేజీ జలాలతో జలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశారని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అందించిన పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నార. వైఎస్సార్ ఆశయాల బాటలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముడుపల్లి రామ క్రిష్ణారెడ్డికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఘన నివాళి



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి చంద్రగిరి మండలం శానంబట్ల గ్రామంలో బుధవారం జరిగిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ముడుపల్లి సురేష్ రెడ్డి తండ్రి దివంగత ముడుపల్లి రామ కృష్ణారెడ్డి గారి దశ దిన కర్మ క్రియలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా రామక్రిష్ణారెడ్డి చిత్రపటానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం సురేష్ రెడ్డితో పాటు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజల పక్షపాతి మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

**వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి**

**అక్షయ క్షేత్రంలో దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్డు పంఫిణీ**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల పక్షపాతి అని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైయస్సార్ 17 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చెవిరెడ్డి కుటుంబ సామాజిక సేవా స్ఫూర్తితో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రంలో గల అక్షయ క్షేత్రంలో అనాథ పిల్లలు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ పాదయాత్ర లో తెలుసుకున్న ప్రజా సమస్యలను 2004 లో సీఎం అయ్యాక వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిష్కరించారని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక చారిత్రక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని కొనియాడారు. తద్వారా రాష్ట్ర బహుముఖ అభివృద్ధికి కృషి చేశారని అభిప్రాయపడ్డారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాడుతున్నారు.విద్యార్థులు, యువత సంక్షేమానికి సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. రాజకీయాల్లోనూ ఉన్నత పదవుల్లోనూ యువతకు అనేక అవకాశాలు కల్పించారని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతో మందికి ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు బాటలు పరిచారని తెలిపారు. రాష్ట్రంలో పేదల సంక్షేమానికి అవసరమైన కృషికి ఆనాడే సీఎంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గట్టి పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సేందిల్ కుమార్, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్ మరియు విద్యార్థి,యువజన సంఘాల నేతలు వెంకటేష్ ప్రశాంత్ భార్గవ్ మహేంద్ర రెడ్డి విజయ్ కుమార్ భరత్ కుమార్ రెడ్డి గని దిలీప్ సాయికుమార్ భూపాల్ మధు ప్రతాప్ మాధవ్, పలువురు విద్యార్థులు యువత, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్....ఎమ్మెల్యే విజయశ్రీకి ఘన సన్మానం.

**నాయుడుపేట టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్,786 రఫీ.**



ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట) తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఏ.ఎల్.సి.ఎం గ్రౌండ్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రి ఎక్స్పో అండ్ కిసాన్ మేళా–2026ను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా బుధవారం వ్యవసాయ రంగ అభివృద్ధి,రైతుల సంక్షేమం, ఆధునిక సాగు విధానాల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ,తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్, సులూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ ను నాయుడుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ 786 రఫీ, సాధారణంగా ఆహ్వానించి శాలబార్లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అవధానం సుధీర్,పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానాబాల సుబ్బారావు, పెళ్లకూరు గోపాలకృష్ణ,క్లస్టర్ ఇంచార్జి నిత్య కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు,జువ్వలపాటి మస్తాన్,ఎస్సీ సెల్ నాయకులు కాపులూరు చక్రపాణి,పలుకూరు ముత్యాలయ్య,బల్లి ముత్యాలయ్య,వాకిరీ వెంకటేశ్వర్లు,పాలెలు అంకయ్య, షరీఫ్,గిరి,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి ఘనంగా పవన్ కళ్యాణ్ 53వ జన్మదిన వేడుకలు..!

**దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ..**



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసైనికులు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, చంద్రగిరి లోని నియోజకవర్గపార్టీ కార్యాలయం నుంచి ఎగువ రెడ్డివారిపల్లె వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎగువ రెడ్డివారిపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెను దేవర మనోహర్, గ్రామ కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ నమూనాను స్ఫూర్తిగా తీసుకుని ప్రత్యేక డిజైన్‌తో జెండా దిమ్మెను ఆకర్షణీయంగారూపొందించారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ "ప్రజలే దేవుళ్లు.. సేవే మార్గం" అనే పవన్ కళ్యాణ్ ఆశయంతో జనసేన పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతోందన్నారు. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారని, కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు, యువజన విభాగానికి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి హైవేలోని కిలారీ గార్డెన్స్‌లో నిర్వహించిన పార్టీ యువజన విభాగ సమావేశానికి దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసైనికులు, యువత భారీగా తరలివెళ్లారు. చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించామని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసైనికులు, యువజన విభాగం ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ 17 వ వర్ధంతి సందర్భంగా గూడూరులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు**

**ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైయస్సార్ పాలన సాగిందని కొనియాడిన మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి**





పతినిధి గూడూరు, నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టాయి. స్థానిక పీవీఆర్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, యువత మరియు పార్టీ అభిమానులు విశేష స్పందనతో తరలివచ్చి రక్తదానం చేశారు. ?ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మహానేత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజల గుండెల్లో వైయస్సార్ చిరస్థాయి : కాకాణిలి

ఈ సందర్భంగా రక్తదాతలను అభినందించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సాగించిన పాలనను కొనియాడారు. ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచే గొప్ప మహానేత అని పేర్కొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

కేవలం రక్తదాన శిబిరానికే పరిమితం కాకుండా, కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించారు. గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన నాయకులు, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే భారీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టి పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, యద్దల నరేంద్రరెడ్డి , కోడూరు మీరారెడ్డి, వేమారెడ్డి కుమారస్వామి రెడ్డి, భక్తవత్సల రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# గరుడ సేవ, వినాయక నిమజ్జనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- 24/7 పర్యవేక్షణతో వినాయక సాగర్ వద్ద భద్రతా ఏర్పాట్లు:జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు
- వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పై జిల్లా ఎస్ పి, నగరపాలక సంస్థ కమిషనర్ సమీక్ష
- వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి
- నిమజ్జన శోభాయాత్రల్లో భద్రతకు పెద్దపీట : కమిషనర్ ఎం. జయకృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

వినాయక చవితి వేడుకలు, శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఒకే సమయంలో రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పండుగను వైభవంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు ఆదేశించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్ల పై స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలసి జిల్లా ఎస్పి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శారదా దేవి, డిప్యూటీ కమీషనర్ అమరయ్య, ఏఎస్పీ రవి మనోహరాచారి, తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ రవీంద్ర, టిటిడి ఎస్ ఈ ప్రసాద్, డిప్యూటీ ఈఓ భాస్కర్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిసిపీ దేవి కుమారి, డి ఎం అండ్ హెచ్ ఓ నాయక్, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, విద్యుత్, ఫిషరీస్, ఆర్టీసీ, డిఎస్పీలు, నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి.మునికృష్ణ, మాంగాటి గోపాల్ రెడ్డి, గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వినాయక చవితి వేడుకలు ఒకే సమయంలో రానున్నందున తిరుపతిలో పండుగలు, నిమజ్జనం, గరుడ సేవ ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, ఉత్సవ కమిటీలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడ సేవ (సెప్టెంబర్ 18, 19 తేదీలు) దృష్ట్యా తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వినాయక నిమజ్జనాలను ప్రధానంగా 3వ రోజు లేదా 7వ రోజు తర్వాత పూర్తి చేసుకునేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటు కోసం సింగిల్ విండో పద్ధతి ద్వారా ముందస్తు అనుమతులు పొందాలన్నారు. మండప నిర్వాహకులు రాత్రివేళల్లో రక్షణ, విద్యుత్ దీపాలు, లైటింగ్ మరియు అగ్నిమాపక భద్రత చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయక సాగర్ వద్ద పటిష్టమైన బారికేడింగ్, 3 నుండి 4 భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్/లైటింగ్, 24/7 పర్యవేక్షణ కోసం శిక్షణ పొందిన ఈతగాళ్ళు (స్విమ్మర్లు), మరియు 2 అత్యవసర ఆంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్ర సమయంలో డిజేలు ప్రదర్శించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం లేదా అశాంతి సృష్టించడం వంటివి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. శోభాయాత్రల నిర్వహణపై సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చేందుకు సెప్టెంబర్ 12న ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్, మునిసిపల్, టిడిడి మరియు విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ నగరంలో వినాయక చవితి వేడుకలను వైభవంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మునిసిపల్ కార్పొరేషన్, పోలీస్, టిటిడి, ఇతర శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మునిసిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనాలకు సంబంధించి సెప్టెంబర్ 14, 16, 20 తేదీలకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసి, రద్దీకి తగ్గట్టుగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్రల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చెట్ల కొమ్మలు అడ్డు తొలగించే చర్యలు చేపట్టాలని, టోయింగ్ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అశ్లీల నృత్యాలు, నిమజ్జన సమయంలో టపాకాయలు వినియోగాన్ని నిషేధించాలని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులకు ప్రత్యేక భద్రత కల్పించాలని ఆదేశించారు. వినాయక సాగర్ వద్ద టీటీడీ ఆధ్వర్యంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, విగ్రహాల నిమజ్జనానికి తెప్పలు, అలంకరణలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు పసుపు, కుంకుమ, కంకణాలు, పుస్తక ప్రసాదం, శ్రీవారి ప్రసాదాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు సెప్టెంబర్ 11 నాటికి పూర్తి చేయాలని తెలిపారు. వినాయక సాగర్ వద్ద అన్నమాచార్య కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, కోలాటాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల నిబంధనలు, భద్రతా ఏర్పాట్లపై నిర్వాహకులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. నిమజ్జన కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ టీటీడీ వారు పుస్తక ప్రసాదాలు, కంకణం వద్ద ఇస్తే అన్ని మండపాల నిర్వాహకులకు ఇస్తామని నిమార్జన కమిటీ వారు తెలిపారు. విద్యార్థుల చేత పార్వతిపుత్ర -- పర్యావరణం కార్యక్రమం ద్వారా మట్టి విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## మినీ గురుకులం విద్యార్థినులకు కోలాటం స్టిక్స్ బహుకరణ

### -16జతలు కోలాటం స్టిక్స్ పంపిణీ చేసిన మయూరి శ్యామ్ యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు 2వ పట్టణంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాల (బాలికలు) విద్యార్థినులకు శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు జీవన్ దాన్ అవయవదాన్ డోనార్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ గారు 16 జతల కోలాటం స్టిక్స్ ను బహుకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ – విద్యతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో బెరుకుతనం పోయి, భవిష్యత్తులో ఉన్నత చదువులు మరియు ఉద్యోగాలలో పర్సనాలిటీ డెవలప్ మెంట్ కు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కృష్ణ దర్శనం పోటీలలో చక్కగా ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ కె.వి. రజని కుమారి గారు మాట్లాడుతూ – పిల్లలు క్రమశిక్షణతో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే భవిష్యత్తులో ధైర్యంగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య ,పిఈటి నాగూరమ్మ, పద్మ , చంద్ర , వనమ్మ , లలిత , రమణమ్మ , రాజేశ్వరి , కల్పన , నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు వై.యస్.ఆర్ :- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల దివంగత మహానేత డాక్టర్ వై.యస్.ఆర్ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం.... అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య అనంతరం వారు మాట్లాడుతూ పేదల గుండెల్లో దేవుడిగా కొలువైన మహానేత, మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు... వైయస్సార్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను నేటికి ప్రజలు గుర్తు చేసుకుంటారు ... దివంగత మహానేత డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారి పరిపాలన ఒక స్వర్ణయుగమని, మళ్లీ అలాంటి పాలను అందించగలిగే నాయకుడు వైయస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అని అన్నారు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రజాపాలన నేటికి పేద ప్రజలు మరువలేదని, వైయస్సార్ ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలో పేద ప్రజలకు విద్య, వైద్యం అందే విధంగా, రైతులకు వ్యవసాయానికి ఊతమిచ్చే విధంగా సంక్షేమ పథకాలను తెచ్చి ప్రజాబంధుగా నిలిచారు.... తండ్రి వైయస్సార్ పాలను ఆదర్శంగా తీసుకొని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ప్రశ్నించే గొంతుకు అణగదొక్కడం తప్ప ప్రజలకు కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి పార్టీలు చేసింది ఏమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి గ్రావెల్, ఇసుక, మట్టి, లిక్కర్ అక్రమ దందాలు నడపడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని.... భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని.... ఇచ్చిన హామీలను నెరవేర్చమని ప్రతిపక్షంగా పోరాడుతుంటే వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి మీద, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద, పార్టీ నాయకుల మీద చంద్రబాబు ప్రభుత్వం అనునిత్యం విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఏఎంసి మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, వైయస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి రాజారెడ్డి, వైయస్సార్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైయస్సార్సీపీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కటకం దీపికా, నాయుడుపేట ఎంపీపీ కొరుగొండ్ల ధనలక్ష్మి, వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, వైయస్సార్సీపీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చదలవాడ కుమార్, వైయస్సార్సీపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటకం జయరామయ్య, వైయస్సార్సీపీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, వైయస్సార్సీపీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ,కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ను సన్మానించిన టిడిపి నేతలు




ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట)
సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లను నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.బుధవారం పట్టణంలోని ఏఎల్ సీ ఎమ్ హైస్కూల్ ఆటస్థలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లకు తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య లు శాలువాలు కప్పి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## గూడూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ వేడుకలు గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద నుండి సుమారు 300 మోటార్ బైకులతో ర్యాలీని పురవీధుల్లో నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీ యువజన శుభాకాంక్షలు ప్రారంభించే క్రమంలో పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా యువజన విభాగం పేరును మరియు లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ లో గూడూరు సుందర్మహల్ థియేటర్ లోని స్క్రీన్ మీద జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాది మంది వీక్షించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. అనంతరం జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్ వద్ద వందల మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చంద్ర నీల్, షేక్ నయిం, కొణిదల ముని గిరీష్, ఇంద్ర వర్ధన్ కుమార్, చైతన్య, వెంకటేశ్వర్లు, నారాయణ రవీంద్రబాబు, కనుపూరు మధు, అవినాష్, శివ, చిట్టమూరు మండలం నుంచి నారాయణ, రూపేష్, భార్గవ్, వాకాడు, చిలకూరు మండలాలకు చెందిన నాయకులు చంద్ర, జమాల్ బాషా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17 వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ వద్ద తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు,శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మరియు జిల్లా నేతలు,నియోజకవర్గ సమన్వయకర్తలు అంజలి ఘటించారు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజాబంధవుడిగా ప్రజల మనసులు గెలిచిన గొప్ప నాయకుడిగా,దేశం లోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రజల ప్రజలు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ జలయజ్ఞం పేరుతో రైతుల అభివృద్ధికి పాటుపడి రైతుల ఆపద్బాంధవుడిగా,రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పేద ప్రజల సంజీవనిగా,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని గెలిపించిన మహానేత మన వైయస్సార్ ని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,నియోజకవర్గ సమన్వయకర్తలు,మహిళనాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పాలిట పెన్నిధి డాక్టర్ వైయస్ఆర్-పేర్నాటి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
పేద ప్రజలకు ఉచితంగా విద్యా వైద్యం అందించాలని మంచి ఉద్దేశంతో స్వర్గీయ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాల ప్రవేశపెట్టారని వీటి ద్వారా ఎంతో మంది పేదవారు ఉన్నత స్థాయికి ఎదిగారని వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు గూడూరు మండలం తిప్పవరప్పాడు గ్రామంలో జరిగిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గూడూరు మండలం తిప్పవరప్పాడు గ్రామంలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పరిపాలనను ఎవరు మర్చిపోలేరని పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత పేదలకు ఉపయోగపడే అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు నేడు రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరూ రాజశేఖర్ రెడ్డి ని మర్చిపోలేరని ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరల ఆశీర్వదించి సీఎం గా గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, సునీల్ రెడ్డి ,రాజారెడ్డి మధుసూదన్ రెడ్డి ,రాధారెడ్డి ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఘనంగా వైఎస్ఆర్17వ వర్ధంతి వేడుకలు..!

### మహానేత రాజన్న ప్రజల గుండెల్లో బ్రతికే ఉన్నారు: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొని వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి



నివాళులర్పించారు. అనంతరం విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి పట్టారు. వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ మరణించి 17 ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ఆర్ చేసిన సేవలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. రాజన్న రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అదే తరహాలో జగనన్న సంక్షేమ పాలనలోనూ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని పేర్కొన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు దూరమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు సర్కారు తమను మోసం చేసిందని రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారన్నారు. జగనన్న పాలన మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటు వున్నారని, రానున్న రోజుల్లో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆ మార్పు చంద్రగిరి నియోజకవర్గం నుంచే ప్రారంభమవుతుందని చెప్పారు. వైఎస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నాయని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు.ఈ కారిక్రమంలో పాలుగున్న నాయకులు కోటాల చంద్రశేఖర్ రెడ్డి, హేమేంద్ర కుమార్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, శంకర్ యాదవ్, వై చంద్రశేఖర్ రెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి, మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోటి రెడ్డి, రామ్ తేజ్, మైఖేల్, రాజశేఖర్ రెడ్డి, నవీన్, మాధవరెడ్డి, నగిరి చంద్రారెడ్డి, ఒంటి శివశంకర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మురళీ ఖాన్, దామోధర్ నాయుడు, రెడ్డప్ప, బాలాజీ, నాగరాజ్, చెంగల్రాయులు, వరలక్ష్మి, గోపాల్, వెంకట్రత్నం, అజయ్, రమేష్ రెడ్డి, మునికృష్ణ, ప్రసాద్ రెడ్డి, బోస్ రెడ్డి, మౌనీష్ రెడ్డి, బికె యాదవ్, రాజయ్య, మదనమోహన్ రెడ్డి, చెంచురత్నం శెట్టి, బుచ్చిబాబు, పృధ్వి, హరి, బాలాజీ, వాసు, సిద్ధిక్ బాషా, ప్రకాష్ రెడ్డి, శివ నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక

### -నెమళ్లూరు బుజ్జి, యూనిట్ ఇంచార్జి



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్
కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని యూనిట్ ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి తెలిపారు. బుధవారం నాడు ఎన్టీఆర్ నగర్ నందు యూనిట్ నెంబర్ 13 సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి దిశా నిర్దేశంతో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే యూనిట్ స్థాయి సమావేశం ఎన్టీఆర్ నగర్ నందు యూనిట్ ఇంచార్జ్ బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు విడదీయరాని అనుబంధం ఉందని కార్యకర్త పార్టీకి వెన్నుముక అని తెలిపారు. సమావేశానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే విధంగా అందరం కష్టపడతామని, పార్టీ ఏ కార్యక్రమం ప్రవేశపెట్టిన తూచా తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఆనందంగా సంతృప్తిగా ఉన్నారని కార్యకర్తలు తెలిపారు. యూనిట్ స్థాయిలో కార్యకర్తలు గుర్తించిన సమస్యలను కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది వాటిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లే పరిష్కరించే విధంగా తీర్మానించారు. ఈ యూనిట్ సమావేశానికి బూత్ ఇన్చార్జీలు ఆకుల సునీత, మెదూరు శివకుమార్, చెంబేటి బాలయ్య, తోకల భరత్ కుమార్, నాయకులు పూల శేఖర్, కోటాచారి, హబీబ్, రియాజ్, జిలాని, శంకరయ్య, రమేష్ బాబు, శివ, వాసు, ఇంతియాజ్, చెంచయ్య, తేజ, హరి, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబియు విద్యార్థులకు సువర్ణావకాశం..!

### గ్లోబల్ కెరీర్ లక్ష్యంగా 'లింక్డ్ఇన్'తో చారిత్రాత్మక ఒప్పందం..



ప్రజా భూమి
ప్రతినిధి,చంద్రగిరి:
?మోహన్ బాబు విశ్వవిద్యాలయం తమ విద్యార్థుల భవిష్యత్తును సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు ఒక అద్భుతమైన అడుగు వేసింది. మారుతున్న ప్రపంచ పోకడలకు అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రముఖ గ్లోబల్ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ 'లింక్డ్ఇన్'తో చారిత్రాత్మక అవగాహన ఒప్పందాన్ని బుధవారం కుదుర్చుకున్నట్లు వైస్ ఛాన్సలర్ మంచు విష్ణు తెలిపారు. "డిగ్రీకి మించి నేర్చుకోండి – రేపటి భవిష్యత్తును నిర్మించుకోండి" అనే ప్రధాన లక్ష్యంతో రూపుదిద్దుకున్న ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు లింక్డ్ఇన్ లర్నింగ్ యొక్క సులభమైన యాక్సెస్ లభించనుంది.?ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు తమ అధికారిక యూనివర్సిటీ ఐడీలతో దాదాపు 25,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ స్థాయి కోర్సులను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా 24/7 ఉచితంగా నేర్చుకునే వెసులుబాటు కలుగుతుంది. ముఖ్యంగా నేటి ఉద్యోగ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, మోడరన్ మార్కెటింగ్, క్రియేటివ్ డిజైన్, లీడర్‌షిప్ వంటి అత్యాధునిక రంగాలలో విద్యార్థులు ప్రత్యేక శిక్షణ పొందవచ్చు. తరగతి గది విద్యకు తోడుగా ఇటువంటి ఆచరణాత్మక నైపుణ్యాలు తోడవ్వడం వల్ల విద్యార్థులు చదువు పూర్తి కాగానే ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోగలరని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు గ్లోబల్ పరిశ్రమల గుర్తింపు పొందిన ప్రత్యేక సర్టిఫికేట్లు అందజేస్తారు. వీటిని విద్యార్థులు తమ లింక్డ్ఇన్ ప్రొఫైల్స్‌లో ప్రదర్శించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను సులభంగా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లింక్డ్ఇన్ ఇండియా హయ్యర్ ఎడ్యుకేషన్ హెడ్ సబా కరీమ్, రీజినల్ హెడ్ వంశీ కృష్ణ రెడ్డి, రీజినల్ అకౌంట్ డైరెక్టర్ సాక్షి రహేజాతో పాటు మోహన్ బాబు విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సారథి వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పక్కాగా విచారణ ప్రక్రియ..



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

సైదాపురం మండలం నందు సర్ 2026 లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు ప్రకటించిన షెడ్యూల్ మేరకు పక్కాగా విచారణ చేపడుతున్నామని ఏఈఆర్వో మరియు అదనపు ఏఈఆర్వోలు తెలిపారు. మండలంలోనీ తు రిమెర్ల పరిధిలో 131,132 పోలింగ్ స్టేషన్ లలో మంగళవారం హియరింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్నికల సంఘం నిర్ణయించిన ధ్రువపత్రాలను విచారణ సమయంలో అందచేసిన యెడల అర్హులైన వారికి తుది జాబితాలో ఓటు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనరెడ్డి,తహసిల్దార్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## "రాష్ట్రస్థాయిలో గూడూరు శ్రీ గాయత్రి విద్యార్థి ప్రతిభ "



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి మోక్షిత్ రావు తిరుపతిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ – 2026 పోటీలలో హాకీ నందు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంతో స్కూల్ నందు విద్యార్థిని కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి మోక్షిత్ రావు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమని అలాగే విద్యార్థి భవిష్యత్తులో జాతీయస్థాయిలో క్రీడల్లో అద్భుతంగా రాణించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుప్రజ, మస్తాన్ బి, రేవంతి, భవాని, రజని, పర్వీన్, నాసిరా , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



కళాశాల విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ఆధునిక ప్రపంచాన్ని శాసించే క్వాంటం టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలైనటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం ఎంతో ముఖ్యమని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు.. స్థానిక ఎన్.వి.ఎ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రం మరియు గణిత శాస్త్రం విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రతిష్టాత్మక 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' మరియు 'వైజర్' సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి 'క్వాంటమ్ టెక్నాలజీస్ ఫేజ్–1' కోర్సును విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికేట్లు సాధించారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ ఈ కోర్సును పూర్తి చేసినందుకు గానూ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక 'అకడమిక్ క్రెడిట్' అందచేస్తుందని అన్నారు.. ఈ క్రెడిట్లను విద్యార్థుల వ్యక్తిగత అపార్ ఐడీ ఖాతాలకు డిజిటల్ పద్ధతిలో నేరుగా జమ చేయడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. నరసింహులు గారు మరియు భౌతికశాస్త్ర విభాగ అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు ఈ నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగ అధ్యక్షులు డాక్టర్ బాపనయ్య, డాక్టర్ పరంధామయ్య, డాక్టర్ ప్రసన్నలక్ష్మి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్ ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజ్ ఆవరణలో రెండో రోజు నల్ల బ్యాడ్జీ లతో నిరసన - శ్రీకాళహస్తి డిపో



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఏపీ జేఏసీ అమరావతి ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐదు రోజులా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో భాగంగా నిరసన తెలుపుతున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి పి ఎస్ కుమార్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి మధు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ పి నరసింహులు శ్రీకాళహస్తి డిపో ఉద్యోగస్తులు. మాకు రావాల్సిన పి ఆర్ సి , డి ఎ లు, ఆర్ ఐ ని వెంటనే చెల్లించాలని. పెండింగ్ అలావెన్సులు, సరెండర్ లీవులు. సత్వరమే చెల్లించాలని తెలియజేయడమైనది డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ పి రమేష్ బాబు డిపో సెక్రెటరీ లింగమూర్తిగ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి రోశయ్య డిపో ముఖ్య నాయకులు పిఎస్ ప్రసాద్ కుప్పయ్య సుధాకర్ రామకృష్ణ బాలాజీ సురేష్ మురళి డిపోలో ఉన్న ముఖ్య నాయకులు రెండు వ రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగినది.

## శింగనమల నియోజవర్గంలో ఉండే ఎంపీటీసీలకు గౌరవ వేతనం మంజూరు చేయాలి

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామంజి యాదవ్ . ప్రజాభూమి, పుట్లూరు. శింగనమల నియోజవర్గం లో 83 ఎంపీటీసీ లు ఉన్నాయనీ వీరికి పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు మంజూరు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వనికి సంబంధించిన అధికారాలను అనంతపురం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ కోరడమైనది, శింగనమల మండలంలో 12 ఎంపీటీసీలు, నార్పల 16 ఎంపీటీసీలు, పుట్లూరు 11 ఎంపీటీసీలు, ఎల్లనూరు 10 ఎంపీటీసీ లు, బుక్క రాయసముద్రం 19 ఎంపీటీసీలు, గార్లదిన్నె 15 ఎంపీటీసీలు ఉన్నాయి, వీరికి పెండింగ్ గౌరవ వేతనాలు ఉన్నాయి, ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన వారు ఎంపీటీసీ లు,ప్రజా సమస్యలను అధికారాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి బాధ్యత ఎంపీటీసీల బాధ్యత,కాబట్టి పెండింగ్ లో ఉన్న ఎంపీటీసీలు గౌరవ వేతనాలు మంజూరు చేయాలి ప్రభుత్వనికి సంబంధించిన అధికారాలకు అనంతపురం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట).

నాయుడుపేట మండలం, పుదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయన పాఠశాల ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను,సిబ్బందిని ఆదేశించారు.పాఠశాల ఆవరణలోకి కుక్కలు,ఇతర జంతువులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ పాఠశాల అవసరాల నిమిత్తం టైల్స్ (టైల్స్ ) మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి,నాయుడుపేట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ కామి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన అందించిన 108 అంబులెన్స్ సేవలు, ప్రజా సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గుర్తు చేసుకున్నారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమం ముగింపులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, మాజీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సభ్యుడు ఏళ్ల మోహన్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా దివ్యాంగుడి రక్తదానం అభినందించిన వైసీపీ నాయకులు ఎద్దల నరేంద్రరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా గూడూరులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో గాంధీనగర్‌కు చెందిన వైసీపీ నాయకుడు దివ్యాంగుడు చల్లా మోహన్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్రరెడ్డి పాల్గొని రక్తదానం చేసిన చల్లా మోహన్‌ను అభినందించారు. దివ్యాంగుడైనప్పటికీ సమాజ సేవా దృక్పథంతో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నరేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు పాల్గొన్నారు.

## క్వారీల అంశంపై మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలకు ఎమ్మెల్యే భాను ప్రకాష్ కౌంటర్



ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.

ఆరోపణలకు ఆధారాలు చూపాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలోనే క్వారీలకు అనుమతులు ఇచ్చారని తెలిపారు.చెర్లోపల్లి ప్రాంతంలోని క్వారీల అంశంపై మాజీ మంత్రి ఆర్.కె. రోజా చేసిన వ్యాఖ్యలకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్పందించారు. క్వారీల పేరుతో రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు. బుధవారం వడమాలపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వారీలకు సంబంధించిన అనుమతులు గత ప్రభుత్వ హయాంలోనే ఇచ్చారని భాను ప్రకాష్ పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్వారీలకు అనుమతులు ఇచ్చి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించారంటూ మాజీ మంత్రి రోజాపై ఆయన ఆరోపణలు చేశారు. తాను అక్రమ క్వారీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. క్వారీలకు సంబంధించిన అనుమతులు, బ్లాస్టింగ్ నిబంధనలు, ఇతర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్రమ క్వారీలు లేదా నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వానికి క్వారీల వ్యవహారంలో సంబంధం ఉందంటూ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని భాను ప్రకాష్ కోరారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో అనవసరమైన ఆందోళన ఏర్పడే అవకాశం ఉందన్నారు.భూముల ధరల అంశంపైనా వ్యాఖ్యానించారు.చెర్లోపల్లి ప్రాంతంలో భూములకు ఎకరాకు కోటి రూపాయలు చెల్లించాలంటూ కొందరు ఒత్తిడి చేస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అంశంపై పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.విజయపురం పరిధిలోని గ్రామాల్లో మూడు నెలలుగా విద్యుత్ సరఫరా లేదంటూ మాజీ మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలపైనా భాను ప్రకాష్ స్పందించారు. మూడు నెలలుగా విద్యుత్ సరఫరా లేని గ్రామాలను చూపించాలని ఆమెను కోరారు. సమస్యలపై మాట్లాడే ముందు వాస్తవాలను పరిశీలించి మాట్లాడాలని సూచించారు.క్వారీల విషయంలో అక్రమాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తాను కూడా కోరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతుల ప్రయోజనాలు, ప్రజల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో భారీ ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ బైక్ ర్యాలీలో వందలాది బైకులతో జనసైనికులు, పార్టీ నాయకులు, వీర మహిళలు మరియు అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో జనసేన జెండాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "జనసేన యువజన విభాగం" కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. యువతకు దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమంపై నాయకులు, జనసైనికులు తమ హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఘనంగా అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుచానూరు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు వెంకట్ రాయల్ ఆధ్వర్యంలో బుధవారం తిరుచానూరు ఆలయ గేట్ సమీపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రాయల్ మాట్లాడుతూ.. ప్రజా సేవే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వెంకట్ రాయల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బండ్ల లక్ష్మీపతి, తపసి మురళి రెడ్డి, చంద్రమౌళి, ప్రతాప్ రెడ్డి, యుగంధర్, సమర, దండు లక్ష్మీపతి, బీజేపీ నాయకురాలు పుష్ప మరియు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించండి

### -అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను సమన్వయంతో విజయవంతం చేద్దామని అదనపు జిల్లా జడ్జి వి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలో వారీగా ఎన్ని కేసులు పరిష్కారమవుతాయి, ఎలాంటి కేసులు ఉన్నాయి తదితర అంశాలపై చర్చించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, రాజీ కాదగిన కేసులను ఖచ్చితంగా పరిష్కరించేందుకు పోలీసులు కృషి చేయాలన్నారు. ఇందుకోసం న్యాయశాఖ పరంగా అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ విషయంలో పోలీసు అధికారులు కక్షిదారులను పిలిపించి రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ప్రయోజనాలను వివరించాలన్నారు. సోమవారం నుండి ఫ్రీ సిట్టింగ్ నిర్వహించి కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం తెలియజేసిన కేసులను పరిష్కరించేందుకు ఆయా స్టేషన్ల పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్, ఎక్సైజ్ సిఐలు ప్రసాద్ బాబు, అబ్దుల్ కరీం, లక్ష్మీ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ -- ఘనంగా జనసేన యువజన విభాగం ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో పాటు జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ తీగల చంద్రశేఖర్ రావు మరియు గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కె. మోహన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో భారీ సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువత పాల్గొన్నారు. పార్టీ జెండాలను చేతబట్టి జనసేనాని పవన్ కళ్యాణ్ పట్ల తమ అభిమానాన్ని, మద్దతును చాటుకున్నారు. ర్యాలీలో జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బైక్ ర్యాలీ గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమై దర్గా, గాంధీ విగ్రహం, టవర్ క్లాక్ సెంటర్, రాజా వీధి మీదుగా ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఉత్సాహభరితంగా సాగింది.అనంతరం ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా జనసేన పార్టీ పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతతో అనుసంధానమయ్యారు. ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం లోగో, గీతం ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు వీక్షించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న జనసేన యువజన విభాగం "జై కొట్టు" కేవలం ఒక నినాదం కాదని, రేపటి యువతకు దేశ ఉజ్వల భవిష్యత్తుపై ఒక భరోసా అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు, మహిళలకు ప్రాధాన్యత కల్పించే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు కె. మోహన్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా "జై కొట్టు.. జనసేన యువజన విభాగం" కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. యువత ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా జనసేన యువజన విభాగం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, సాయి, అక్బర్, నవీన్, మురళి, సందీప్, కుమార్, వసంత, సుభాన్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పోర్టు భూములపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల పరిధిలో ప్రతిపాదిత పోర్టు నిర్మాణానికి నిర్దేశించిన భూములను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తూపిలిపాలెం ప్రాంతంలోని పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూములను ఆయన పరిశీలించి, అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోర్టు భూములకు సంబంధించిన మ్యాపులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భూముల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, సంబంధిత అంశాలపై వాకాడు తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్‌తో పాటు ఇతర అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోర్టు నిర్మాణం వల్ల స్థానికంగా ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశంపై మత్స్యకార పెద్దలు జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు.తమ సమస్యలను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.అదేవిధంగా తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి, పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూముల విషయంలో పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూముల పరిశీలనలో జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఘనంగా జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలంలోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన నియోజకవర్గంలోని కూటమి నాయకులు , ఎమ్మెల్యే కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు కేకు తినిపించుకొని పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ వద్దగల చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుండి విచ్చేసిన కూటమి నాయకులతో కలసి భారీ కేక్ ను కట్ చేసి పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గారు. అనంతరం కేకు ఒకరికి ఒకరు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**- సంక్షేమ పథకాల రూపశిల్పిగా వైఎస్ఆర్‌కు ఘన నివాళి**
**- పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహోన్నత నేత**
**- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైఎస్ఆర్**



ప్రజాభూమి, వేంపల్లె

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నేతగా ఆయన చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేయడమే వైఎస్ఆర్సీపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, ఎంపీటీసీ సభ్యులు కటిక చంద్ర, మణిగోపాల్ రెడ్డి, కొండయ్య, రాజ్ కుమార్, హబిబుల్లా, నాయకులు రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పోతిరెడ్డి శ్రావణ్, అంజీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద దివంగత ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి17వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, గంగారి రవేష్, హరిప్రసాద్ రెడ్డి,ప్రభాకర్, పురుషోత్తం రెడ్డి,నగేష్,ఇర్ఫాన్,మునిశేఖర్ రెడ్డి,గణేష్ రెడ్డి, అస్సన్ సాహెబ్,రసూల్,జాన్ బాబ్,నాగరాజు,దయాకర్ రెడ్డి,ఇరాని ఖాదర్, షబ్బీర్,రఫీ,శంకర్ రెడ్డి,రహీం,గిరి రెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, శ్రీనివాసులు, గుణ, ప్రకాష్, శివకుమార్, బాబురావు, మోహన్, బుజ్జమ్మ, మంజుల, సుశీలమ్మ, శ్రీకాంత్, లక్ష్మీపతి రెడ్డి, ఆనందరావు, వెంకటరమణ, శ్రీను, ఇన్బనాధన్, నరేష్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన తిరు పెక్స్-2026

**జిల్లాస్థాయి తపాలా బిల్లల ప్రదర్శన**
**తిరుమల క్షేత్ర వైభవాన్ని ప్రతిబింబించే నాలుగు ప్రత్యేక తపాలా కవర్లు విడుదల**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తపాలా శాఖ తిరుపతి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరు పెక్స్-2026 జిల్లాస్థాయి తపాలా బిళ్ళల ప్రదర్శన తిరుపతిలోని గొల్లవానికుంట సమీపంలో ఆయిల్ మిల్ రోడ్ లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి తిరుపతి తిరుమల దేవస్థానం అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు కర్నూల్ పోస్టల్ రీజియన్ పోస్ట్మాస్టర్ జనరల్ వెన్నెల ఉపేంద్ర , కర్నూల్ పోస్టల్ డివిజన్ రీజియన్ డైరెక్టర్ పోస్టల్ సర్వీసెస్ సుధాకర్ మాల్యా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి చేతులు మీదుగా తిరుమల క్షేత్రానికి సంబందించిన ఆనంద నిలయం, జపాలి తీర్థం, శ్రీవారి పాదాలు, ఆకాశగంగా తీర్థం లను నాలుగు ప్రత్యేక తపాల కవర్లను విడుదల చేశారు వీటికి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, ప్రముఖ ఫిలాటలిస్ట్ చంద్రశేఖర్ అదేవిధంగా గోశాల బాలపెంచలయ్య లు స్పాన్సర్లుగా వ్యవహరించారు ఈ ప్రత్యేక కవర్లను తిరుమల క్షేత్రం లోని ఆధ్యాత్మిక, చారిత్రాత్మక , సాంస్కృతిక వైభవాన్ని తపాల జ్ఞాపకాల రూపంలో చిరస్థాయిగా నిలుపుతాయి, ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక అధికారి వెంకయ్య చౌదరి మాట్లాడుతూ ఫిలాటెలీ అనేది కేవలం తపాలా బిల్లుల సేకరణే కాకుండా దేశ చరిత్ర, సాంస్కృతిక సాంప్రదాయాలు, అదేవిధంగా వారసత్వాన్ని తెలుసుకునే చక్కని మార్గమని పేర్కొన్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో ఫిలాటెలీ పట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా వారి జ్ఞానాన్ని సృజన సృజనాత్మకతను విస్తరించవచ్చని అన్నారు తిరుమల క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే ప్రత్యేక కవర్ల విడుదల ఒక అభినందనీయమైన కార్యక్రమాన్ని పేర్కొన్నారు తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జపాలు తీర్థం ప్రత్యేక కపాల కవర్ కు స్పాన్సర్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు మరింతగా వినియోగించుకోవాలని ముఖ్యంగా చిన్నారులు, యువత, ప్రస్తుత కాలంలో ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను ధైర్యంగా అధికమించి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు పోస్ట్మాస్టర్ జనరల్ కర్నూల్ రీజియన్ డాక్టర్ వెన్నెల ఉపేంద్ర మాట్లాడుతూ ఫిలాటెలీ ద్వారా దేశ చరిత్ర , సంస్కృతి, కళలు మరియు వారసత్వం గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందని విద్యార్థులు తపాల బిళ్ళల సేకరణ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు డైరెక్టర్ పోస్టల్ సర్వీసెస్ కర్నూల్ రీజియన్ డాక్టర్ సుధాకర్ భార్య మాట్లాడుతూ తపాలా శాఖ కాలానుగుణంగా ఆధునిక సేవలను అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతుందని పేర్కొన్నారు తిరుపెక్స్-2026 వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో యువతలో ఫిలాటెలీ పట్ల పెంపొందించడం తోపాటు కపాల శాఖ చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు ఈ ప్రత్యేక కవర్లు తిరుమల క్షేత్రంలోని ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, సాంస్కృతిక వైభవాన్ని తపాల జ్ఞాపకాల రూపంలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు తిరుపెక్స్-2026 లో భాగంగా విద్యార్థుల కోసం ఫిలాటిలి పై అవగాహన వర్క్ షాప్ ను మరియు లేఖా రచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన మూడో తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు ప్రజలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరు పెక్స్-2026 ను విజయవంతం చేయాలని తిరుపతి డివిజన్ సీనియర్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ మేజర్ సైదా తన్వీర్ కోరారు

# పేదల గుండెల్లో చెరగని ముద్ర - ఆరోగ్యశ్రీ ప్రదాత వైఎస్ఆర్

**ఘనంగా అపర భగీరథుడి 17వ వర్ధంతి వేడుకలు**
**పట్టణంలోని 8 విగ్రహాలకు నివాళులర్పించిన వైకాపా నేతలు**



ప్రజాభూమి, పులివెందుల

పేదల పాలిట పెన్నిధి, ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు పులివెందుల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్లు వరప్రసాద్, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ తదితర నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని చందమామ దాబా, కదిరి రోడ్డు, నల్లపరెడ్డిపల్లె రోడ్డు, ముద్దనూరు రోడ్డు, ఉలిమెల రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ యార్డు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఆయన మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉన్నాయ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. పులివెందుల అభివృద్ధికి రింగ్ రోడ్లు, శిల్పారామం, ఐటీ పార్క్, గోవిందరాజా మిల్స్, సన్ గ్లాస్ ఫ్యాక్టరీ, ట్రిపుల్ ఐటీ, జేఎన్టీయూ కాలేజీలను తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ దేనని, ఎన్నో ప్రాజెక్టులు కట్టించి రైతులకు నీరందించిన జలదాత అని అన్నారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, ఆర్టీసీ జయరాములు, గంగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం, హరి, రాయుడు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనాని జన్మదినం.. శ్రీకాళహస్తిలో వేడుకల జాతర: దండి నరేంద్ర

**- శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పీక్స్‌కు**
**- శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దండి నరేంద్ర ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల జోరు**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జనసేన నాయకులు, జనసైనికుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పలు కార్యక్రమాల్లో పాల్గొని, జనసైనికులతో మమేకమై జనసేనాని కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

.1. శ్రీకాళహస్తి ఆలయంలో రుద్రాభిషేకం
పవన్ కళ్యాణ్ ఆరోగ్యం, ఆయురారోగ్యం, మానసిక ప్రశాంతత, దృఢమైన నాయకత్వం కోసం శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది.

2. శ్రీకాళహస్తి ఆలయంలో ప్రత్యేక పూజలు
తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

3. భారీ బైక్ ర్యాలీ
సుమారు 200 బైకులతో 78 కి.మీ. మేర ముచ్చివోలు నుంచి రేణిగుంట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జనసేన సందేశాన్ని చాటిచెప్పడం జరిగింది.

4. జనసైనికులతో 'జై కొట్టు' కార్యక్రమం
భారీ ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి, నియోజకవర్గంలోని పెద్ద సంఖ్యలో జనసైనికులతో కలిసి 'జై కొట్టు' కార్యక్రమాన్ని వీక్షించి, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడం జరిగింది.

5. అనాథాశ్రమంలో అన్నదానం
అనాథలతో పాటు శారీరక వైకల్యంతో ఉన్న సుమారు 70 మందికి భోజనం అందించి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 6. కందాడులో మొక్కలు నాటడం
కందాడు పంచాయతీ పరిధిలో రహదారుల వెంట మొక్కలు నాటి, అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగింది.

7. శ్రీకాళహస్తి పట్టణంలో భారీ అన్నదానం
సుమారు 500 మందికి రుచికరమైన భోజనం అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

8. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ
శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరికీ పరిశుభ్రమైన పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

9. నియోజకవర్గవ్యాప్తంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు
రేణిగుంట, కందాడు, బి.పి. అగ్రహారం, ముచ్చివోలు, అమందూరు, మద్దిలేడు, వాగవేడు, సూరవారిపల్లె, విప్పమనపట్టెడ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొని జనసైనికులతో కలిసి జనసేనాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

10. కరకంబాడిలో జనసేన జెండా ఆవిష్కరణ
కరకంబాడిలో జనసేన జెండాను ఎగురవేసి పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడం జరిగింది.

"జనసైనికుల ప్రేమే నా బలం.. వారి నమ్మకమే నా బాధ్యత"

సమయం పరిమితి కారణంగా హాజరు కాలేకపోయిన మరికొన్ని కార్యక్రమాలు ఉన్నప్పటికీ, నియోజకవర్గవ్యాప్తంగా జనసైనికులు చూపించిన అపారమైన ప్రేమ, ఆప్యాయత, గౌరవం ఎంతో సంతోషాన్ని కలిగించింది.

నాపై జనసేన నాయకులు, జనసైనికులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను.

ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ప్రతి జనసైనికుడికి, పార్టీ నాయకులకు, అభిమానులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

జనసేనాని పవన్ కళ్యాణ్ కి మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
లిఆయనకు ఆయురారోగ్యాలు, శక్తి, ప్రశాంతత, మరింత బలమైన నాయకత్వాన్ని ప్రసాదించాలని ఆ పరమేశ్వరుడిని ప్రార్థిస్తున్నాను.

# శ్రీకాళహస్తిలో ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణా అరికట్టండి - సిపిఐ నేత జనమాల గురవయ్య



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణం అర్ధనారీశ్వర స్వామి ఆలయం సమీపం స్వర్ణముఖి నదిలో విచ్చలవిడిగా ప్రోక్లిన్ సహాయంతో టిప్పర్లుతో మట్టిని తరలిస్తున్నారు అని వెంటనే రెవెన్యూ అధికారులు అరికట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జే గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, స్వర్ణముఖి నది నుండి మట్టి తరలించడంతో నదిలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. అధికారిక పనులు కోసం మట్టి తరలిస్తున్నట్లు చెబుతూ బయట ప్రైవేటు వ్యక్తులకు ఈ మట్టిని తరలించి అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు . వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులు ఈ మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# తడి చెత్త,పొడి చెత్త వేరు చేద్దాం. - ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

స్వచ్ఛత పఖ్వాడా -- 2026 పాఠశాలలో చేయాల్సిన రోజు వారీ కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు పాఠశాల పరిశుభ్రత తరగతి గదులు, ప్రాంగణం, ఆట స్థలం, పరిసరాలను శుభ్రం చేసి చెత్తను తడి/పొడి చెత్తగా వేరు చేయడం చూపించడం జరిగినది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి మాట్లాడుతూ పాఠశాలలోనూ మరియు మన ఇండ్ల లోనూ తడి చెత్త, పొడి చెత్త లను వేరుచేసి జీవరాశి మనగడకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సుహాసిని విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పులివెందులలో భారీ రక్తదాన శిబిరం - 223 మంది రక్తదానం



ప్రజాభూమి, పులివెందుల

అపర భగీరథుడు,ఆరోగ్యశ్రీ ప్రధాత దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 223 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్లు వరప్రసాద్, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, దేరంగుల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ప్రదాత వైఎస్ఆర్ అని, రైతుల కోసం ప్రాజెక్టులు కట్టిన జలదాత అని, ఆరోగ్యశ్రీతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్, శ్రీరాములు, కిరణ్, ప్రశాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్త ఆశ్రమం ప్రారంభించిన వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రి సమీపంలో నూతనముగా ఏర్పాటుచేసిన సమస్త ఆశ్రమం నిర్వాహకులు అనిల్ పిలుపుమేరకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కడియాల లక్ష్మీనారాయణ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త ఆశ్రమం నిర్వహించడం గొప్ప విశేషమే అన్నారు. ఈ ఆశ్రమంలో దాదాపు 12 మంది వృద్ధులు, వికలాంగులు, అందులు ఉన్నారని వారు తెలిపారు. అనంతరం నిర్వాహకులు అనిల్ మాట్లాడుతూ ఎవరైనా దాతలు సహరించి సహాయ సహకారాలు ఆశ్రమానికి అందించాల న్నారు. సహకరించే దాతలు 6305745365 నెంబర్కు ఫోన్ చేయాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతర కార్యక్రమాలు జరుపుకునే వారు ఈ నెంబర్ను సహకరించాలన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారు ఈ ఆశ్రమంలో నిర్వహించాలన్నారు.

# పులివెందులలో వీధిలైట్ల సమస్యకు చెక్ - కొత్త లైట్లతో వెలుగులు

**ప్రజా ఫిర్యాదులపై స్పందించిన కమిషనర్ తనూజ**
**- స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు**





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వీధిలైట్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా మున్సిపల్ కమిషనర్ తనూజ చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీకి కొత్తగా వీధిలైట్లు మంజూరు కావడంతో వాటిని వెంటనే అన్ని సచివాలయాలకు పంపిణీ చేశారు. వీధిలైట్లు లేని, పాడైన ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కమిషనర్ తనూజ స్వయంగా పర్యటించి లైట్ల ఏర్పాటు పనులను, వాటి పనితీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజలకు ఎక్కడైనా వీధిలైట్ల సమస్య ఉంటే వెంటనే తమ సచివాలయంలోని వార్డు అమినిటీ సెక్రటరీ లేదా వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా త్వరితగతిన లైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంధులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతిని పురస్కరించుకొని వైకాపారాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కొంగనపల్లె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా మున్సిపల్ వైకాపాయించార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కొంగనపల్లి మురళి లు హాజరై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అందులకు అన్నాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇరు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో పథకాలు అందించిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. అలాంటి నాయకుడు లేని లోటు ఈనాడు రాష్ట్రంలో కనిపిస్తూనే ఉంది అన్నారు. ఆయన పథకాలుమళ్లీ ప్రజలకు చేరువ అవ్వాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లి రవి, దాసరి చంద్రమౌళి, హరి, ఆర్టీసీ జయరాములు, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

**వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పేర్ని నాని, పేర్ని కిట్టు పార్టీ శ్రేణులతో భారీ బైక్ ర్యాలీ.. అనంతరం అన్నదానం**



### రాజకీయ నాయకుడు ఎలా బ్రతకాలో చూపించిన మహనీయుడు వైఎస్సార్: మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), పేర్ని కిట్టు నాయకత్వంలో కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఆనందపేటకు చేరుకోగా, అక్కడ ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: మాజీ మంత్రి పేర్ని నాని**

ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, వైఎస్సార్ పాలనా స్ఫూర్తిని, ఆయన తీసుకొచ్చిన మార్పులను గుర్తు చేసుకున్నారు.నాయకత్వానికి నిర్వచనం: "రాజకీయ నాయకుడు ఎలా బ్రతకాలో, ఎలా పరిపాలన చేయాలో చూపించిన నాయకుడు వైఎస్సార్. 'కాకిలా కలకాలం బ్రతికే కంటే హంసలా ఆరునెలలు బ్రతికితే చాలు' అనే సామెతకు ఆయన తన జీవితంతో నిజమైన అర్థం చెప్పారు. భూమి ఉన్నంత కాలం ఆయన క్రీతి, జ్ఞాపకాలు మిగిలిపోతాయి."అందరికీ సంక్షేమం: "ముఖ్యమంత్రిగా పేదలతో పాటు చివరికి చంద్రబాబు ఇంటికి కూడా సబ్సిడీ పై గ్యాస్ అందించిన గొప్ప మనసున్న నేత ఆయన. విపక్షాల్లో ఉన్న నాయకులు కూడా వైఎస్సార్‌ను గౌరవించి సలాం చేస్తారు."విప్లవాత్మక పథకాలు: "ప్రతి ఇంట్లో చదువు ద్వారానే పేదరికం పోతుందని నమ్మి 'ఫీజు రీయింబర్స్ మెంట్' తీసుకొచ్చారు. ఆరోగ్యశ్రీ, 108 సేవలు, పశువులకు ఎమర్జెన్సీ వాహనాలు ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు."బందర్ అభివృద్ధికి బాటలు: "మచిలీపట్నానికి పూర్వవైభవం తెచ్చింది, కృష్ణా యూనివర్శిటీని మంజూరు చేసింది, ప్రతి గ్రామంలో ఇంటింటికీ తాగునీరు అందించింది వైఎస్ రాజశేఖరరెడ్డియే."వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గం, ఆయన ఆశయాలు నేటి తరానికి నిరంతరం ఆదర్శంగా నిలుస్తాయని పార్టీ నాయకులు పేర్కొన్నారు. నివాళి కార్యక్రమం అనంతరం పట్టణంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీ పాల్గొన్న మాజీ మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. చేతిలో పార్టీ జెండా పట్టుకుని, సామాన్య కార్యకర్తలా ముందుండి ఈ ర్యాలీని నడి పించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఇచ్చిన పిలుపు మేరకు ఈ బైక్ ర్యాలీని భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు.కార్యకర్తల కోలాహలంపార్టీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు మరియు యువకులు వందలాది బైక్‌లపై వైఎస్సార్‌సీపీ జెండాలు చేతబట్టుకుని, "వైఎస్సార్ అమర్ రహే" నినాదాలతో మచిలీపట్నం పురవీధులను హోరెత్తించారు. నగరంలోని ప్రధాన సెంటర్లు మరియు డివిజన్లలో సాగిన ఈ బైక్ ర్యాలీ వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ పేర్ని నాని, కిట్టు మరియు ఇతర నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జనసముద్రమైన బందరు ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**డీసీఎంస్ ఛైర్మన్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో కోలాహలంగా వేడుకలు జనసేన పార్టీ కార్యాలయం వద్ద భారీ కేక్ కటింగ్, జెండా ఆవిష్కరణ బండి రామకృష్ణ సమక్షంలో భారీగా జనసేనలోకి చేరికలు**



**నగరాన్ని హోరెత్తించిన వేలాది బైక్‌ల రంగుల ర్యాలీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

బందరు నియోజకవర్గంలో జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో, అత్యంత ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇన్ ఛార్జ్, DCMS ఛైర్మన్ బండి రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజకవర్గ నలుమూలల నుండి వేలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు.జెండా ఆవిష్కరణ & భారీ కేక్ కటింగ్యానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద బండి రామకృష్ణ జనసైనికులతో కలసి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పవన్ కళ్యాణ్ నాయకత్వానికి, ఆశయాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.భారీగా పెరిగిన పార్టీ బలం: జనసేనలో చేరికలుఈ సందర్భంగా పలు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బండి రామకృష్ణ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారికి బండి రామకృష్ణ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గుండెల్లో పవన్ కళ్యాణ్.. రోడ్లపై జనప్రభంజనం!వేడుకల్లో భాగంగా నగరంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది జనసైనికులు బైక్‌లపై "పవన్ కళ్యాణ్ జైజేలు" కొడుతూ సాగడంతో బందరు వీధులన్నీ జనసేన నామస్మరణతో హోరెత్తాయి. నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించి, కేక్‌లు కట్ చేస్తూ పండుగ వాతావరణాన్ని తలపించారు.



## ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేలా పంటల సాగులో మార్పులు చేసుకోవాలి





**ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం పరిరక్షణ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చుఅగ్రి ఎక్స్‌పో కిసాన్ మేళా–2026లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకుంటున్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు, యాజమాన్య పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.కంకిపాడు మండలంలోని శ్రీకృష్ణ కళ్యాణ వేదికలో బుధవారం కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (ATMA) సౌజన్యంతో నిర్వహించిన అగ్రి ఎక్స్‌పో–కిసాన్ మేళా–2026లో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది అధిక వర్షాల కారణంగా పంట నష్టం సంభవించిందని, ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు నాట్లు వేయడం ఆలస్యమైందని తెలిపారు.

మారు తున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగు, యాజ మాన్య విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. అధిక మోతాదులో ఎరువులు వినియోగించడం వల్ల భూమి నిర్మాణం, స్వభావంలో మార్పులు వచ్చి వేరు వ్యవస్థ బలహీనపడటంతో పాటు సూక్ష్మజీవుల వృద్ధి తగ్గిపోతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టిన పొలాల్లో పంట నష్ట పరిమితి తక్కువగా ఉండటంతో పాటు వేరు వ్యవస్థ, భూమి ఆరోగ్యం మెరుగ్గా ఉండటం, వానపాములు,f సూక్ష్మజీవుల సంఖ్య అధికంగా ఉండటం గమనించామని చెప్పారు. రైతులు అవసరమైన మోతాదులో మాత్రమే ఎరు వులు వినియోగించాలని, తద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. రాను న్న రబీ సీజన్‌లో నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా మినుము విత్తనాలను తగిన విధంగా సిద్ధం చేసుకుని విత్తుకోవాలని తెలిపారు. పిఎండిఏస్ విధానాన్ని అవలంబించడంతో పాటు ఎల్-షేప్ బండ్లు ఏర్పాటు చేసుకుని వరితో పాటు ఇతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ పథకాలను అందిస్తున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారుపెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. వాతా వరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అగ్రి ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన యాంత్రీకరణ, ఎరువులు, ప్రకృతి వ్యవసాయ స్టాల్స్ రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఎల్నినో కారణంగా పంట నష్టం సంభవించే పరిస్థితుల్లో రైతులు పీఎం ఎఫ్బి వై పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్‌పామ్ తోటల్లో స్వల్పకాలిక పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.కార్యక్రమంలో రైతులు–శాస్త్రవేత్తల ముఖాముఖి నిర్వహించి వరి, మినుము, శనగ పంటల సాగు, నూతన వంగడాలు, ఎల్నినో ప్రభావంపై రైతులకు సూచనలు అందించారు. శాస్త్రవేత్తలు మినుము సాగులో ఎకరానికి 16–20 కిలోల విత్తనం మాత్రమే వినియోగించాలని, ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. అగ్రి ఎక్స్‌పోలో వ్యవసాయ యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు, బయోఫెర్టిలైజర్లు, పురుగు మందులు తదితర స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కే జ్యోతి రమణి, కంకిపాడు, గుడివాడ, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు ధన కోటేశ్వరరావు, కే ప్రసాద్ రావు, కొండ ప్రవీణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ సి రవీంద్రారెడ్డి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, స్టేట్ అగ్రిమిషన్ ప్రతినిధులు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కపర్దీశ్వర కోనలో 2 వేల సీడ్ బాల్స్ చల్లిన విద్యార్థులు

సిద్దవటం, ప్రజాభూమి:

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దవటం రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అటవీ అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. సిద్దవటం టౌన్ బీట్‌లోని కపర్దీశ్వర కోన సమీపంలో జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 60 మంది విద్యార్థులు 2 వేల సీడ్ బాల్స్‌ను అటవీ ప్రాంతంలో చల్లారు.

అలాగే 100 తాటి విత్తనాలను నాటారు. సీడ్ బాల్స్ ఆవశ్యకత, వాటి తయారీ విధానంపై విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ మక్తర్ బాషా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, అడవుల అభివృద్ధిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి సురేష్, ఫారెస్ట్ బీట్ అధికారులు, అసిస్టెంట్ బీట్ అధికారులు, ప్రొటెక్షన్ వాచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ పెంకాక్ సిలాట్ పోటీలకు ఎల్ఆర్‌జీ విద్యార్థులు

**-సత్యసాయి జిల్లా నుంచి ఎనిమిది మంది క్రీడాకారుల ఎంపిక**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పుదుచ్చేరిలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో నిర్వహించనున్న 7వ సౌత్‌జోన్ పెంకాక్ సిలాట్ ఛాంపియ న్‌షిప్–2026కు శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరిలో ఎల్ఆర్‌జీ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు జి. రుచిత, కురుబ మణితేజ, ఎల్ఆర్‌జీ కళాశాలకు చెందిన డి. సానియా ఉన్నారు. అలాగే సీ-మ్యాన్ అకాడమీకి చెందిన యతికారుక్మిణి, ఆర్.రియా, ఓంకార్ దేవ్, జి.ఎం. రాజు, ఎఫ్. సమీర్ సౌత్‌జోన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు దారితీసే ఈ ఛాంపియన్‌షిప్‌లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎల్ఆర్‌జీ విద్యాలయానికి చెందిన ఇద్దరు పదో తరగతి విద్యార్థులు సౌత్‌జోన్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఏహెచ్ఎం హరినాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు సుధ అభినందించారు. పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులు సౌత్‌జోన్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పెంకాక్ సిలాట్ కోచ్ ఎస్.ఆర్. ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు రియాజ్ బాషా, ఉపాధ్యక్షులు ఖాన్ బాబా ఫక్రుద్దీన్, కార్యదర్శి జనార్దన్ రెడ్డి, హరికృష్ణ, సాదిక్ తదితరులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పుదుచ్చేరిలో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరచి ఎల్ఆర్‌జీ విద్యాలయం, ఎల్ఆర్‌జీ కళాశాల, సీ-మ్యాన్ అకాడమీతో పాటు సత్యసాయి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆహార సరఫరాలో

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి ఆకస్మిక తనిఖీలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యత, నిల్వలు, హాజరు వివరాలు, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి ఆదేశించారు.బుధవారం ఆయన కృష్ణాజిల్లాలోని గుడ్లవల్లేరు, గుడివాడ, పామర్రు మండలాల్లో పర్యటించారు. గుడ్లవల్లేరు మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో భౌతిక హాజరు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన హాజరు మధ్య వ్యత్యాసాలను గుర్తించి, సంబంధిత సిబ్బంది నుంచి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గుడివాడలోని మండల స్థాయి స్టాక్ పాయింట్ (ఎం.ఎల్.ఎస్. పాయింట్), పామర్రులోని అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ ఉమెన్స్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.అంగలూరు అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 9 మంది పిల్లలకు గాను భౌతికంగా 7 మంది మాత్రమే హాజరై ఉండగా, ఆన్‌లైన్‌లో 9 మంది హాజరుగా నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యత్యాసంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.గుడ్లవల్లేరు–1 అంగన్‌వాడీ కేంద్రంలో భౌతికంగా నలుగురు పిల్లలు హాజరై ఉండగా, ఆన్‌లైన్‌లో ముగ్గురి హాజరు మాత్రమే నమోదు చేసినట్లు గుర్తించారు. గుడ్ల నిల్వలను పరిశీలించగా ఫేజ్–IVకు చెందిన 11 గుడ్లు ఉన్నట్లు గుర్తించారు. సూపర్‌వైజర్ కేంద్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించకపోవడం, సందర్శన రికార్డుల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాస్తవంగా నలుగురు పిల్లలకు ఆహారం అందించినప్పటికీ ఆన్‌లైన్‌లో ముగ్గురిని మాత్రమే నమోదు చేయడంపై విచారణ జరిపి, సంబంధిత అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించారు.గుడ్లవల్లేరు–6 అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్ల నిల్వలను పరిశీలించగా గత నెలకు చెందిన 270 గ్రీన్ కలర్ గుడ్లు, నాలుగో వారానికి చెందిన 34 బ్రౌన్ కలర్ గుడ్లు, మొదటి వారానికి చెందిన 330 బ్లూ కలర్ గుడ్లు ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడ కూడా ఆన్‌లైన్, భౌతిక హాజరు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించిన కమిషన్ సభ్యులు, సూపర్‌వైజర్ క్రమం తప్పకుండా కేంద్రాన్ని సందర్శించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



గుడ్లవల్లేరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా మొత్తం 282 మంది విద్యార్థులకు గాను 252 మంది హాజరైనట్లు గుర్తించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, మెనూ బోర్డు ప్రదర్శించకపోవడాన్ని గుర్తించి, నిబంధనల ప్రకారం మెనూను అమలు చేయాలని సూచించారు. చక్కీలు తదితర ఆహార పదార్థాలను బియ్యం బస్తాల్లో నిల్వ చేసినట్లు గుర్తించిన కమిషన్ సభ్యు లు, ఆహార పదార్థాలను పరిశుభ్రమైన ప్రదేశం లో, నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిల్వ చేయాలని ఆదేశించారు.జడ్పీహెచ్ గుడ్లవ ల్లేరు పాఠశాలలో గుడ్ల నిల్వలను పరిశీలించగా భౌతికంగా 1,310 గుడ్లు ఉండగా, స్టాక్ రిజిస్ట ర్‌లో 850 గుడ్లు మాత్రమే నమోదు చేసినట్లు గుర్తించారు. దీంతో భౌతిక నిల్వలకు, రిజిస్టర్‌లో నమోదైన నిల్వలకు మధ్య 460 గుడ్ల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీనిపై ఎంఈఓ ద్వారా సమగ్ర పర్యవేక్షణ జరిపించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్ల కొరత లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణంలో గుడ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠ శాలల్లో ఆహార పదార్థాల నిల్వలు, పంపిణీ, స్టాక్ రిజిస్ట ర్లు, హాజరు వివరాలు తదితర అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు సూచించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత, పరిమాణం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి టి. శివరామ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఐ విమల, డిప్యూటీ డిఇఓ రవి కుమార్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, లీగల్ మెట్రాలజీ శాఖ సిబ్బంది, సంక్షేమ శాఖలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# ధరల మంటలో సామాన్యుడి బతుకు!

- నిత్యావసరాల ధరలకు కళ్లెం వేయాలి
- మార్కెట్లపై అధికారుల నిఘా ఏది? వ్యాపారుల దందాకు అడ్డుకట్ట వేయాలి
- ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు

**ప్రజా భూమి ప్రతినిధి-పరవాడ**

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్నంటుతుండటంతో సామాన్యుడి బతుకు భారంగా మారిందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోందని అన్నారు. బుధవారం పరవాడలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. బియ్యం, కూరగాయలు, వంట నూనెలు, పప్పుదినుసులు, పంచదార తదితర నిత్యావసర సరుకుల ధరలు సామాన్య ప్రజలకు అందనంత స్థాయికి చేరుతున్నాయని కృష్ణం నాయుడు అన్నారు. రోజుకు రూ. 500 నుంచి రూ. 1,000 వరకు కూలి సంపాదించే కార్మికుడి నుంచి నెలకు రూ. 30 వేల నుంచి రూ. 35 వేల వరకు వేతనం పొందే మధ్యతరగతి ఉద్యోగి వరకు ధరల పెరుగుదల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. నెల రోజులకు సరిపోవాల్సిన కుటుంబ బడ్జెట్ వారం రోజుల్లోనే ఖాళీ అవుతున్న పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఆదాయాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, మరోవైపు నిత్యావసర ధరలు మాత్రం చుక్కలు చూపిస్తు న్నాయని అన్నారు. దీంతో పిల్లల చదువులు, వైద్యం, ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు వంటి ఇతర ఖర్చులను ఎలా భరించాలో తెలియక కుటుంబాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయని



పేర్కొన్నారు. మార్కెట్లలో కొంతమంది వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కృష్ణం నాయుడు ఆరోపించారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఎవరు పెంచుతున్నారు? అధిక ధరలకు సరుకులు విక్రయిస్తున్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అని ప్రశ్నించారు. ముఖ్యంగా బియ్యం ధరల పెరుగుదల పేద కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. మార్కెట్‌లో బియ్యం కొనుగోలు చేసే స్తోమత లేక నిరుపేదలు కనీస అవసరాలను తీర్చుకోవడానికే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సహనాన్ని పరీక్షించకుండా ప్రభుత్వం వెంటనే మేల్కొనాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసర ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు మార్కెట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ధరలు పెంచే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరల నియంత్రణలో అధికారులు విఫలమైతే సామాన్య ప్రజల తరపున ఉద్యమించాల్సి వస్తుందని కృష్ణం నాయుడు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిత్యావసర ధరలకు కళ్లెం వేయాలని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# టిడిపి కార్యాలయంలో జనహృదయనేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో ఆయన మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా



భావిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్‌దని అన్నారు. రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజా సేవకు వేదికగా మార్చిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొని యాడారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టి, నిస్వార్థ సేవతో కోట్లాది మంది అభిమా నాన్ని సంపాదించుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. యువతలో సామాజిక చైతన్యం నింపుతూ, బాధ్యతాయుతమైన రాజకీ యాలకు మార్గదర్శిగా నిలుస్తున్నారని తెలిపా రు. ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, మానవ తా దృక్పథం, సేవా తపన కలిగిన నాయకుడిగా పవన్ కళ్యాణ్ ప్రజల హృదయా ల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలను వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సార్థకం చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, నియోజకవ ర్గంలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజా సేవలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అట్టహాసంగా వాడవాడలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## బ్లడ్ బ్యాంకు నందు రక్తదాన శిబిరం ఏర్పాటు.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు వాడవాడలా పార్టీలకతీతంగా అభిమానులు, జనసైనికుల మధ్య పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై పలుచోట్ల కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు . ఈ వేడుకలలో భాగంగా తొలుత రామచంద్రపురం పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్న బ్లడ్ బ్యాంక్ నందు జనసేన నాయకులు, ఆర్ఆర్ గ్రాండ్ అధినేత, కొండ్రెడ్డి శ్రీనివాసరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులు, అభిమానులుతో అధిక సంఖ్యలో బైక్‌లపై భారీ ర్యాలీగా ద్రాక్షారామం తరలివెళ్లారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయంలో తొలుత ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజం పట్ల పూర్తి బాధ్యత, నిజాయితీ కలిగిన నాయకుడు అధికారంలో ఉంటే గ్రామాలకు, పరిపాలనకు, పర్యావరణ



పరిరక్షణకు ఎంతటి మేలు జరుగుతుందో పవన్ కళ్యాణ్ తన శాఖల నిర్వహణలో నిరూపించి చూపించారని కొనియాడారు. తీసుకున్న ప్రతి శాఖలోనూ తనదైన ముద్ర వేస్తూ, అభివృద్ధిని చేతల్లో చూపిస్తూ నేటి యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే పార్టీలకతీతంగా ఆయన అభిమానులు ముందుకు వచ్చి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించడం తమకెంతో గర్వంగా ఉందని ఇన్చార్జి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అభిమానులు, జనసైనికులు ఒకరికొకరు కేక్ తినిపించుకుని పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు, ఎన్. ఆర్. ఐ దేగల నాగేంద్ర, బొండా వెంకన్న, జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, గొల్లపల్లి కృష్ణ, శ్రీహరి పంతులు, కొండమూరి సత్యనారాయణ, బొండా వెంకట నరసింహనాయుడు, సలాది శ్రీనివాసరావు, ముప్పనపల్లి గణేష్‌లతో పాటు మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వంట ఏజెన్సీలకు వేతనాలు చెల్లించాలి

**ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి**

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట ఏజెన్సీలకు 3నెలలుగా రావాల్సిన మెనూ చార్జీలు, గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలి. మండల కేంద్రం చాట్రాయిలో డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీలకు జూన్, జులై ,ఆగస్టు 3నెలలుగా రావాల్సిన మెనూ చార్జీలు,గౌరవవేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐసిసిటియు అనుబంధ స్కీం వర్కర్స్ ఫెడరేషన్ మండల కార్యదర్శి బంటు పూజిత ఆద్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు విచ్చేసిన సిపిఐ ఎంఎల్ లిబరే షన్ జిల్లా కార్యదర్శి డి పుల్లారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులు,వంట ఏజెన్సీలు అతి తక్కువ వేతనాలతో,ప్రభుత్వం



ఇస్తున్న అతిత క్కువ మెనూచార్జీలతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అన్నా రు. నిత్యావసర సరుకు ల ధరలు పెరిగిపోతు న్నా పాలకులు కార్మి కుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వంట ఏజెన్సీలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన మెనూ చార్జీలు, గౌరవేతనాలు వెంటనే చెల్లిచకుంటే సెప్టెంబర్ 12న వంద లాది మందితో విజయ వాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేపడతామని హెచ్చరించారు. స్కీమ్ వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ




సౌకర్యాలు అమలు చేయాలని, కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే స్మార్ట్ కిచెన్ కేంద్రాలను వెంటనే రద్దు చేయాలని డిమాం డ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ. 26 వేల వేతనాలు చెల్లిం చాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల ని, స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని జిల్లా కార్యదర్శి డి పుల్లారా వు డిమాండ్ చేసారు. ప్రతి కార్మికుడికి రూ. 5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని, ప్రతి నెల 1వ తేదీన జీతాలు



చెల్లించాలని, 12 నెలల వేతనాలు, గ్రాట్యుటీ, నెలకు రెండు సెలవులు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరా వుకు, ఎంఈఓ అసిస్టెంట్ దారా దిలీప్ కుమార్కు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో స్కీమ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు, బి పూజిత, పరికల కళావతి, మేకల కుమారి, ఎం విజయకుమారి మల్లేశ్వరి, బి ఆనంద రావు, ఎ సుందరం ఎస్ కే హుస్సేన్ బి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన మానవ హక్కుల సంఘం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి సురేష్ కుమార్ నేతృత్వంలో బుధవారం ఆగిరిపల్లి లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. హనుమాన్ జంక్షన్ రోడ్డులోని అను డీలక్స్ సినిమా హాల్ ప్రాంతం నుంచి అమ్మవారిగూడెం గ్రామం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లకంచెలు, మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను జేసీబీ, డోజర్, ట్రాక్టర్ల సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ నంజం రామకృష్ణ, ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి రెబ్బ వెంకట నాగరాజశేఖర్, ఉద్యోగుల విభాగం జిల్లా చైర్మన్ తాడిశెట్టి వెంకట నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి పలగాని వెంకట కోటేశ్వరరావు, జిల్లా మీడియా చైర్మన్ ఎస్.ఎస్. బాబు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మెగా రక్తాదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు జరగక జనసేన పార్టీ జిల్లా నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ శిబిరాలు ను సందర్శించి సునీల్ కుమార్ సేవ గుణం ను కమిట్మెంట్ ను అభినందించారు ఎం సునీల్ కుమార్ గత కొన్ని నెలలు గా నూజివీడు టౌన్ పరిసర ప్రాంతాల్లో అమెరికన్ హాస్పిటల్ సౌజన్యం తో అనేక క్యాంప్ లు పెట్టి పేద ప్రజలు కి ఎంతో సేవ చేస్తున్నారని ఇప్పటివరకు మెడికల్ క్యాంప్ లు వలన దాదాపు 100 మంది దాకా ఉచితంగా ఓపరేషన్స్



చెయ్యియించడం చాలా అభినందనీయం అని కొనియాడారు అంతేకాకుండా రక్తదాన శిబిరం కూడా పెట్టి నూజివీడు ప్రభుత్వ హాస్పిటల్ వారి బ్లడ్ బ్యాంక్ కి బ్లడ్ పంపడం చాలా గొప్ప విషయం అని అన్నారు బ్లడ్ ఇచ్చిన దాతలు ని కొనియాడారు వారికి సర్టిఫికెట్‌లు అందచేశారు ఈ కార్యక్రమంలో ముత్యాల కమేష్ రామిశెట్టి తేజస్విని రేపాని రాజు షేక్ బాజి రాజశేఖర్. దద్దనాల శ్రీనివస్ మరియు జనసేన నాయకులు వీర మహిళలు భారీఎత్తున పాల్గొన్నారు

## స్మార్ట్ పోలీసింగ్ యాప్ ద్వారా మొబైల్ ఫోన్ లభ్యం

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**



మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నావారు, మాకు తెలియ పరిస్తే స్మార్ట్ పోలీసింగ్ యాప్ ద్వారా మేము మీ యొక్క ఫోన్ నీ కనుగొని మీకు అందించటం జరుగుతుందని, స్తానిక ఎస్ఐ సాదిక్ తెలిపారు. మండలంలోని చింతరేవుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి యొక్క మొబైల్ ఆరు నెలల క్రితం పోగొట్టుకోవడం జరిగింది, దానిని స్మార్ట్ పోలీసింగ్ యాప్ ధ్వారా అతని మొబైల్ ని బుధవారం రికవరీ చేసి బాధితునికి అందించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరిదై నా మొబైల్ పోయినా వెంటనే పోలీసువారికి ఫోన్ యొక్క వివరములు చెప్పినట్లయితే, స్మార్ట్ పోలీసింగ్ ద్వారా మీ మొబైల్ ఫోన్ రికవరీ చేసి అందజేయడం జరుగుతుందనీ, కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## విద్యార్థులకు టీషర్ట్స్ బహుకరణ..



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు మండల పరిధిలో గల ఎంపీపీ స్కూలుకు నడపన జగపతి ఆర్థిక సహాయంతో వారి స్వగ్రామం తిల్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గల 3 పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు (100మంది)సుమారు 25 వేల రూపాయలు విలువగల టీ షర్ట్స్ ను బహూకరించారు. జీవీఎస్వీఆర్ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ శాశ్వతదాత నడపన జగపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ చైర్మన్ కామిశెట్టి రంగారావు ,ఎంపీటీసీ సభ్యులు నడపన స్వామి, మాజీ సర్పంచ్ నడపన శ్రీనివాసరావు గ్రామ అభివృద్ధి ప్రదాత కామిశెట్టి అయ్యప్ప నాయుడు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఇంటి శ్రీరాములు ,ఏఎంసీ డైరెక్టర్ నీలం తాతాజీ , బోడపాటి కాశీ,బల్ల వాసు, చినబాబు, స్కూల్ హెచ్ ఎ మ్ చికిలే రాజ్ కుమార్ రాజు , ప్రోత్సాహకులు రాయపూడి భవానీప్రసాద్ హెడ్ మాస్టర్ జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాల పరిశీలనకు ప్రత్యేక గ్రామసభలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల్లో గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల సమన్వయంతో పం చాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఈ గ్రామసభలు నిర్వహిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఓటర్ల గుర్తింపు, జాబితాల పరిశీలన, ధ్రువీకరణ కోసం వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో గ్రామసభలకు హాజరై ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి ధ్రువీకరిస్తారని పేర్కొన్నారు. సంబంధిత వర్గాల ఓటర్లు, గ్రామ ప్రజలు గ్రామ సభల్లో పాల్గొని జాబితాల పరిశీలనకు సహకరించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అబ్దుల్ సలాం కోరారు.

## శ్రీరామ పిరమిడ్ ధ్యాన కేంద్రం పునఃప్రారంభం

**ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ**




విజయవాడ నగరంలోని గురునానక్ కాలనీలో నూతనంగా తీర్చిదిద్దిన శ్రీరామ పిరమిడ్ ధ్యాన కేంద్రం, శ్రీరామ జనరల్ స్టోర్ పునఃప్రారంభోత్సవం సెప్టెంబర్ 4న శుక్రవారం వైభవంగా నిర్వహించనున్నట్లు విజయవాడ పిరమిడ్ స్పిరిచు వల్ సొసైటీస్ మూవ్‌మెంట్ కార్యవర్గ సభ్యుడు శ్రీరామ హరిప్రసాద్ తెలిపారు. డాన్ బాస్కో పాఠశాల పక్క రోడ్డులోని ఎన్ఏసీ కళ్యాణ మండ పం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని, ఈ సంద ర్భంగా ప్రత్యేక సామూహిక ధ్యానం, ఆత్మీయ కలయిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆత్మబంధువులు, ధ్యాన మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని కోరారు. ఇతర వివరాలకు 98857 30895, 98666 95940 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఆగిరిపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, పక్కా గృహాల వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత నేత రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని రామచంద్రపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆపార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొని డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొణిదల పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలు అందించాలి.

జన్మదినం సందర్భంగా పొలిదండాలతో సుబ్రహ్మణ్య స్వామి సేవకు అభిమాని ఈశ్వర రాయల్.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బలిజ పల్లి గ్రామానికి చెందిన కొణిదల కుటుంబ అభిమాని ఈశ్వర రాయల్ పొలిదండాలతో తిరుత్తణి లోని సుబ్రమణ్య స్వామి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఈశ్వర్ రాయల్ తిరుత్తణి లోని సుబ్రమణ్య స్వామి ఆలయానికి వెళ్లి నడక మార్గం మెట్లపై పొలి దండాలు పెట్టుకుంటూ కొండపైకి వెళ్లారు. అక్కడ జనసేన పార్టీ నాయకులు ఈశ్వర్ రాయల్ కు ఘన స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఈశ్వర్ రాయల్ చూపిన అభిమానం అమోఘమని అభినందనలు తెలిపారు. అనంతరం సుబ్రహ్మణ్యస్వామి కి విభూది కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఈశ్వర రాయల్ మాటాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలకు సేవలందించి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి ప్రజలకు సేవలు అందించాలని సుబ్రహ్మణ్య స్వామిని ప్రార్ధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## చిల్లకూరు గురుకులాన్ని తనిఖీ చేసిన గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి–గూడూరు

చిల్లకూరు నందున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం స్కూల్ ను విజిట్ చేసి పిల్లలకు సరైన వసతులు కల్పించాలని అలా కానీ పక్షంలో మిమ్మల్ని అందరిని బదిలీ చేస్తానని తెలిపిన. డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పిల్లలు పడుకుంటున్న డార్మెటరీ ను పరిశీలించి అక్కడ పరిశుభ్రంగా లేదని, సిబ్బందిని పిలిచి ఎలా? పిల్లలలు ఇక్కడ పడుకునేది మన ఇంట్లో ఉన్నట్టే గా పిల్లలు ఇక్కడ ఉన్నది ఇక్కడ శుభ్రంగా లేదని దూర్వాసన వస్తుంటే ఎం చేస్తున్నారు మీరు చూసుకోవాలి కదా అని అడిగారు. అనంతరం పిల్లలు తినే మెస్ ను పరిశిలించి అక్కడ ఉన్న వంటలను పరిశీలించి నాణ్యమైన కూరగాయలనే వాడండని వార్డెన్ కు తెలిపారు. అనంతరం పిల్లలను కలసి కోట గురుకులం నుండి వచ్చిన పిల్లలు ఎంతమంది ఉన్నారని, మీకు ఇక్కడ వసతలు అన్ని సరిగా ఉన్నాయా లేదా అని అడిగారు అనంతరం పిల్లలు ఇక్కడ సరిగా లేవని తెలుపుగా మిమల్ని కోట నుండి అధికారులు రాత్రికి రాత్రి పోలీస్ వారిని పెట్టి తరలించడం బాధాకరం నేను ఈ విషయం ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని త్వరలో కోట నుండి తీసేసిన రెసిడెన్షియల్ ను మరల మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. త్వరలో కోట నుండి వచ్చిన వారందరూ నూతన రెసిడెన్షియల్ మంజూరు అవుతుందని అందులోకి మీరంతా వెళ్లి జాయిన్ అవుదురని తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి బాలుకి సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి–తొట్టంబేడు

మండలం లో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు,కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యంని ఫిన్లాండ్ లో అంతర్జాతీయ విద్యా అధ్యయన శిక్షణా కార్యక్రమం విజయవంతం గా ముగించుకుని వచ్చిన సందర్భంగా శ్రీకాళహస్తికి చెందిన నాగమల్లి కృష్ణ మూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడురాజశేఖర్ మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ ఆర్.పి.బి.యస్ ఉన్నత పాఠశాల భువన విజయం లో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు సాహిత్యం మరియు మిమిక్రీ కళను ఫిన్లాండ్ దేశంలో కూడా ప్రదర్శించడం శ్రీకాహస్తి నియోజక వర్గానికే గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,నవీన్, జ్యోతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

- తిరుపతి డిసిసి అధ్యక్షులు బాలగురుంబాబు
- సూళ్లూరుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డి కిరణ్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి–నాయుడుపేట

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త డి. కిరణ్ కుమార్, జిల్లా నేతలు మరియు వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొని వైఎస్ఆర్ ఘాట్ వద్ద అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబుమాట్లాడుతూ... వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజా బంధువుగా ప్రజల మనసులు గెలిచిన గొప్ప నాయకుడని, దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు వైఎస్ఆర్ గారని కొనియాడారు. సూళ్లూరుపేట సమన్వయకర్త డి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ... జలయజ్ఞం పేరుతో రైతుల అభివృద్ధికి పాటుపడి రైతుల ఆపద్బాంధవుడిగా, రాజీవ్ ఆరోగ్యశ్రీతో పేద ప్రజలకు సంజీవనిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని గెలిపించిన మహానేత వైఎస్ఆర్ గారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తపాల దామోదర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసింహులు, అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ రత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మధుకర్ బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్వేత, దొరవారిసత్రం మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ రికవరీ.



ప్రజా భూమి ప్రతినిధి–రేణిగుంట.

రేణిగుంట మండలం కరకంబాడికి చెందిన మునిశేఖర్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై రేణిగుంట పోలీసులు (సి ఈ ఐ ఆర్) పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి గుర్తించి, రికవరీ చేశారు. అనంతరం రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితుడు మునిశేఖర్‌కు తిరిగి అప్పగించడం జరిగింది. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు మొబైల్ ఫోన్ రేణిగుంట పోలీసులు అందజేశారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమ ప్రదాత వైఎస్సార్

- పేద ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు
- జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి

ప్రజా భూమి ప్రతినిధి–గూడూరు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేసిన నాయకుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన అందించిన సుపరిపాలన, సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. వైఎస్సార్ తరహా పాలన తిరిగి రావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను గూడూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శాంతినగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించి పలువురి నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదాతలను నాయకులు అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. జలయజ్ఞం ద్వారా మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించి వ్యవసాయానికి ఊతమిచ్చారని గుర్తుచేశారు. వైఎస్సార్, జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించడం తప్ప కూటమి ప్రభుత్వం కొత్తగా ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకురాలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బూదూరు గురవయ్య మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిం చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.



కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్రరెడ్డి, కోడూరు మీరారెడ్డి, కుమారస్వామిరెడ్డి, బత్తిని విజయకుమార్, చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శ్రీనివాసులు, నాయకులు భక్తవత్సలరెడ్డి, మాగ్దూం, అట్ల శ్రీనివాసులురెడ్డి, ఎల్లా శ్రీనివాసులురెడ్డి, మహేంద్ర యాదవ్, బల్లి వెంకటేశ్వర్లు, మనుబోలు కృష్ణయ్య, ఈదూరు ప్రసాద్, సంపత్‌కుమార్, సుభాన్ తదితరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని

## జిల్లాలో సమర్థ వంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి–కడప

జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రచార కార్యక్రమాన్ని (క్యాంపెయిన్) సమర్ధవంతంగా నిర్వహించి, వ్యాధి నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత వైద్య, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఅర్ఎస్ సమావేశ మందిరంలో సెప్టెంబరు 11 నుండి సెప్టెంబరు 24 వరకు 14 రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమ సన్నద్ధతపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమ సన్నద్ధతపై ప్రచురించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రజలకు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలపై ఈ 14 రోజుల పాటు విస్తృత



అవగాహన కల్పించాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన దిశగా వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తమ వంతు బాధ్యతలను బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో కుష్టు కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తు లో జిల్లాను కుష్టు రహితంగా మార్చడమే లక్ష్యంగా అధి కారులు పనిచేయాలని సూచించారు. పురుష, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటిని జల్లెడ పట్టి సర్వే చేయాలన్నారు. ఏ ఒక్క కేసూ విస్మరణకు గురికాకుండా 100% పక్కాగా వివరాలు సేకరించాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే వెనువెంటనే తగిన వైద్య చికిత్సలు ప్రారంభించాలన్నారు. వ్యాధి బారిన పడిన వారు అంగవైకల్యానికి గురికాకుండా సకాలంలో వైద్య సేవలు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, కమిటీ కో–చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ . పి యుగంధర్, మెంబర్ సెక్రటరీ జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ రవి బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా పెంచలయ్య, డిసిహెచ్ఎస్ ఇంచార్జి అధికారి రఫీక్ బాషా, వివిధ శాఖల కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ నేతన్నల సేవలో అందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్దిదారులను ఎంపిక చేయండి
- వీలైనంత వేగంగా రెండో విడత ఆర్థిక సాయం అందజేయాలి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- స్వయం ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు నిర్వహించండి : మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్దిదారులను ఎంపిక చేసి, ఆర్థిక సాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షో రూమ్ ల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల అమ్మకాలు పెంచాలని, రానున్న పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత, హస్త కళకారులు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేసేలా ఇప్పటికే పలు పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యుత్ పథకంతో పాటు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేసేలా నేతన్నల సేవలో పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాల తయారీలో ముఖ్యమైన నూలును పెట్టుబడిగా రుణ రూపేణా సరఫరా చేయాలని మంత్రి సవిత ఆదేశించారు. నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు.

## మాజీ సీఎం వైఎస్ఆర్ అమర్ రహే

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 17వ వర్ధంతి వేడుకలు

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వైఎస్సార్‌కు నిజమైన నివాళి: డీసీసీ ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్




ప్రజాభూమి ప్రతినిధి–మచిలీపట్నం

మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 'పట్టాభి భవన్' నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొడమంచిలి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రైతుల బంధువుగా నిలిచారని కొనియాడారు. 108 అంబులెన్స్ సైరన్ మోగినా, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదల ప్రాణాలు నిలిచినా ప్రతి క్షణం ప్రజల గుండెల్లో గుర్తుండే మహానాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయం రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడడమేనని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తా రాత్రింబవళ్లు కృషి చేసి రాహుల్ గాంధీని ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాలని, అదే వైఎస్సార్‌కు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధి ఎన్. శామ్యూల్, పార్టీ నాయకులు అక్తర్ జమానీ బేగం, కళ్యాణ్ ప్రసాద్ చౌదరి, కె. గోవిందరాజులు, ఎస్.డి. సైఫుల్లా, బి. అప్పారావు, అల్లాబక్షులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.